ప్రతి అక్షరం - ప్రజల కోసం

# రోమింగ్ న్యూస్

తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

పేజీలు : 8
సంపుటి : 3
సంచిక : 172

ఆదివారం 22 డిసెంబర్ 2024 | చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్ | HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD

## అల్లు అర్జున్‌పై అక్బరుద్దీన్ ఒవైసీ సంచలన కామెంట్స్..



**రోమింగ్ న్యూస్ ప్రతినిధి- హైదరాబాద్**

పుష్ప-2 సినిమా విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై అసెంబ్లీలో చర్చ జరిగింది. ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ ఈ ఘటనపై తీవ్రంగా స్పందించారు. అసెంబ్లీ వేదికగా అల్లు అర్జున్ వ్యవహార శైలిని ప్రస్తావించారు. పుష్ప-2 మూవీ విడుదల 2లో



# అబద్దాల సంఘం అధ్యక్షుడు ఎక్కడ..

తెలంగాణ శాసనసభలో రైతు భరోసాపై జరిగిన స్వల్పకాలిక చర్చపై ప్రభుత్వం తరపున సీఎం రేవంత్ రెడ్డి సమాధానం ఇస్తూ ప్రతిపక్ష నాయకుల వైఖరిని తప్పుపట్టారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చేసిన పాపాలను చదవడం తనకు శిక్షగా మారిందన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలుచేస్తామని మరోసారి స్పష్టం చేశారు.

## రైతులను అవమానించిన మీరు నీతులు చెప్తారా..



**రోమింగ్ న్యూస్ ప్రతినిధి- హైదరాబాద్**

రైతులకు రేవంత్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. సంక్రాంతి నుంచి రైతు భరోసా అమలు చేస్తున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. ప్రభుత్వ ప్రకటనపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అసెంబ్లీ వేదికగా మంత్రి తుమ్మల రైతు భరోసాపై ఈ కీలక ప్రకటన చేశారు. రైతు భరోసాపై ప్రభుత్వం సబ్‌కమిటీ ఏర్పాటు చేసిందని తెలిపారు. రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించామని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రైతు భరోసా కింద రైతులకు రూ.80 వేల కోట్లు ఇచ్చిందని అన్నారు. గతంలో సాగుచేయని భూములకు కూడా రైతుబంధు ఇచ్చారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గుర్తుచేశారు. ఏడో రోజు తెలంగాణ అసెంబ్లీ, శాసనమండలి 2లో

## కొండలు, గుట్టలు, లే అవుట్లకు రైతు భరోసా ఇవ్వాలా..



**రోమింగ్ న్యూస్ ప్రతినిధి- హైదరాబాద్**

కొండలు, గుట్టలు, లే అవుట్లకు కూడా రైతు భరోసా ఇవ్వాలా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. దొంగ పాస్ పుస్తకాలు తయారు చేసి రైతు బంధు తీసుకున్నారని ఆరోపించారు. తెలంగాణ అసెంబ్లీ వేదికగా రైతు భరోసాపై జరిగిన చర్చలో సీఎం రేవంత్ మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దల అనుచరులం, బంధువులమని వేల కోట్లు కొల్లగొట్టారని విమర్శించారు. 80వేల 2లో

## మీ ఆటలు సాగవిక..



**రోమింగ్ న్యూస్ ప్రతినిధి- హైదరాబాద్**

సినిమా ఇండస్ట్రీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఇకపై టికెట్ ధరల పెంపు, బెనిఫిట్‌షోలు ఉండవని సీఎం స్పష్టం చేశారు. తాను సీఎంగా ఉన్నంత కాలం అనుమతి ఇవ్వబోనని తేల్చి చెప్పారు. తాము అధికారంలో ఉన్నంత కాలం సినిమా వాళ్ల ఆటలు సాగనివ్వనని వార్నింగ్ ఇచ్చారు. సినిమా వాళ్లు వ్యాపారాలు 2లో




ఇంట్లో ఒక్కడినే కూర్చొని 15 రోజుల నుంచి బాధపడుతున్నాను.నా క్యారెక్టర్ గురించి మాట్లాడుతున్నారు. నేను తెలుగు సినిమా స్థాయి పెంచడానికి సినిమా చేశా.. నా క్యారెక్టర్ గురించి తప్పుగా మాట్లాడుతున్నారు. సినిమా థియేటర్ లో చూస్తేనే తెలుస్తుంది. మూడేళ్లు కష్టపడ్డాను. థియేటర్ లో చూస్తేనే నేను ఏం చేశానో తెలుస్తుంది. నా మీద వస్తున్నావని అవాస్తవం.

**రోమింగ్ న్యూస్ ప్రతినిధి- హైదరాబాద్**

అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 సినిమా డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ మూవీ రిలీజ్ కు ఒక్కరోజు ముందు ప్రీమియర్స్ వేశారు. ఈ క్రమంలో సంధ్య థియేటర్ కు అల్లు అర్జున్ సినిమా చూసేందుకు వెళ్లారు. ఆ క్రమంలో ఆయనను చూసేందుకు అభిమానులు ఎగబడ్డారు. అలాగే అల్లు అర్జున్ సెక్యూరిటీ అభిమానులను తోసెయ్యడంతో తొక్కిసలాట జరిగింది. ఈఘటనలో ఓ మహిళ మృతి చెందగా.. ఓ బాలుడికి తీవ్రగాయాలు అయ్యాయి. ప్రస్తుతం ఆ బాలుడు హాస్పటల్ లో చికిత్స పొందుతున్నాడు. కాగా ఈ ఘటనపై తెలంగాణ సర్కార్ సీరియస్ అయ్యింది. థియేటర్ యాజమాన్యంతో పాటు అల్లు అర్జున్ పై కూడా కేసు నమోదు చేశారు. అల్లు అర్జున్ ను అరెస్ట్ కూడా చేశారు.తాజాగా అసెంబ్లీలో సంధ్య థియేటర్ ఘటన పై రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు అల్లు అర్జున్ ప్రెస్ మీట్ ను ఏర్పాటు చేసి వివరణ ఇచ్చారు.. “జరిగిన ఘటన ఒక ప్రమాదం.. ఇందులో ఎవరి తప్పు లేదు. హాస్పటల్ లో ఉన్న బాలుడు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నా.. ఆ ఫ్యామిలీకి జరిగిన దానికి నేను చాలా బాధపడుతున్నా.. థియేటర్ నాకు ఓ టెంపుల్ 2లో




ఎనిమిది బిల్లులకు ఆమోదం..తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో నాలుగు అంశాలపై లఘు చర్చ జరిగింది.

**రోమింగ్ న్యూస్ ప్రతినిధి- హైదరాబాద్**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నిరవధిక వాయిదా పడ్డాయి. ఏడు రోజుల పాటు సభ జరుగగా.. 37.44 గంటల పాటు నడిచింది. ఈ సమావేశాల్లో మొత్తం 8 బిల్లులు పాస్ చేశారు. అసెంబ్లీ సమావేశాలు 2లో

## న్యూఇయర్ వేడుకల్లో జాగ్రత్త..



**రోమింగ్ న్యూస్ ప్రతినిధి- హైదరాబాద్**

మరికొద్దిరోజుల్లో న్యూఇయర్ రాబోతోంది. కొత్త సంవత్సరాన్ని ఎంతో ఘనంగా ఆహ్వానించేందుకు ఎన్నో ఈవెంట్లు చేస్తుంటారు. న్యూఇయర్ 2లో

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం
22 డిసెంబర్ 2024





## నా పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు.. సీఎం సీరియస్ అవ్వడంపై అల్లు అర్జున్

**మొదటిపేజీ తరువాయి**

లాంటిది. అభిమానులకు ఏదైనా అయితే ముందు నేనే బాధపడతాను అన్నారు. బయట చేస్తుందంతా అసత్య ప్రచారం. ఈ ఘటన జరగడంతో నేను ఎక్కడికి వెళ్లలేకపోతున్నాను. నేను నా సినిమా థియేటర్ లో చూడలేకపోతున్నాను. ఇంట్లో ఒక్కడినే కూర్చొని 15 రోజుల నుంచి బాధపడుతున్నాను.నా క్యారెక్టర్ గురించి మాట్లాడుతున్నారు. నేను తెలుగు సినిమా స్థాయి పెంచడానికి సినిమా చేశా.. నా క్యారెక్టర్ గురించి తప్పుగా మాట్లాడుతున్నారు. సినిమా థియేటర్ లో చూస్తేనే తెలుస్తుంది. మూడేళ్లు కష్టపడ్డాను. థియేటర్ లో చూస్తేనే నేను ఏం చేశానో తెలుస్తుంది. నా మీద వస్తున్నావని అవాస్తవం. అక్కడ రోడ్ షో ఏం చేయలేదు. జనం ఎక్కువైతే నా కారు ఆగిపోయింది. నేను కనిపిస్తేనే జనం జరుగుతారు అని నేను బయటకు వచ్చాను. ఫ్యాన్స్ కు నేను చెప్తేనే వింటారు అందుకే బయటకు వచ్చి అందరిని వెళ్ళమని చెప్పా.. థియేటర్ లో నేను సినిమా చూస్తున్నప్పుడు నన్ను ఏ పోలీసులు కలవలేదు. నా మ్యానేజర్స్ చెప్తే నేను అక్కడి నుంచి వెళ్ళిపోయాను. నాకు అక్కడ జరిగింది తెలియదు. తర్వాత రోజు నాకు తెలిసింది. నా పిల్లలు కూడా అక్కడ ఉన్నారు. నా పిల్లలను వదిలేసి నేను ఎలా వెళ్తాను. నాకు తెలిసిన వెంటనే బన్నీ వాసును పంపించా.. నేను కూడా వస్తా అని చెప్పా.. కానీ అప్పటికే నా మీద వాళ్లు కేసు ఫైల్ చేశారు అని చెప్పారు.. అప్పటికీ నేను వెళ్తాను అన్నాను.. కానీ నా లాయర్లు వద్దు అని అన్ను ఆపేశారు. లేకపోతే నా ఫ్యాన్స్ ను కలవకుండా ఉండగలనా..? నేను షాక్ లో ఉన్నాను. ఇప్పుడు కూడా నేను షాక్ లోనే ఉన్నాను. సినిమా సెలబ్రేషన్స్ మొత్తం ఆపేశాం.. ఆతర్వాత ఓ వీడియో పెట్టాను. నేను ఎప్పటికప్పుడు ఆ బాబు గురించి తెలుసుకుంటూనే ఉన్నాను.ద

## న్యూఇయర్ వేడుకల్లో జాగ్రత్త..

**మొదటిపేజీ తరువాయి**

వేడుకలను ఎంతో గ్రాండ్‌గా నిర్వహిస్తుంటారు. పెద్ద పెద్ద ఈవెంట్లను ఏర్పాటు చేస్తుంటారు. అయితే న్యూఇయరే టార్గెట్‌గా కొందరు డ్రగ్ ఫెడ్లర్‌లు.. న్యూఇయర్ వేడుకల్లో డ్రగ్స్ వినియోగానికి ప్రయత్నిస్తుంటారు. ఇప్పటికే వివిధ రాష్ట్రాల నుంచి పలు విధాలుగా డ్రగ్స్‌ను నగరానికి తీసుకువచ్చేందుకు యత్నించారు. అయితే వారి చర్యలను పోలీసులు ఎప్పటికప్పుడు భగ్నం చేస్తూ వచ్చారు. డ్రగ్స్ సరఫరాపై గత కొద్దిరోజులుగా నిఘా పెట్టిన పోలీసులు.. పెద్ద మొత్తంలో డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న వారిని అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. డ్రగ్స్‌తో పాటు గంజాయి, హెరాయిన్‌ను పోలీసులు పట్టుకున్నారు.ఇదిలా ఉండగా.. న్యూఇయర్ వేడుకల్లో డ్రగ్స్ వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఈ అంశంపై నార్కోటిక్ బ్యూరో ఎస్పీ సాయి చైతన్య ఏబీఎన్ – ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. న్యూ ఇయర్ వేడుకలు సందర్భంగా డ్రగ్స్‌పై పటిష్ట నిఘా ఏర్పాటు చేశామన్నారు. లోకల్ పోలీసులతో కోఆర్డినేట్ చేసుకుంటూ ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. గత 15 రోజుల్లో నాలుగున్నర కోట్ల డ్రగ్స్‌ను పట్టుకున్నామని.. 266 డాగ్స్‌తో రాష్ట్ర వ్యాప్తంగా తనిఖీలు చేశామని చెప్పారు. 100 మీటర్ల దూరంలో ఓ ఇంటిపై పెంచుతున్న గంజాయి మొక్కలను కూడా డాగ్స్ గుర్తించాయన్నారు.ఇతర రాష్ట్రాల నుంచి డ్రగ్స్‌ను మన రాష్ట్రంలోకి రావడానికి ముందే అడ్డుకోగలుగుతున్నామని తెలిపారు. గత 15 రోజుల కాలంలో 641 కిలోల గంజాయి, 15 కిలోల గంజాయి చాక్లెట్లు, 1600 గ్రాముల హాష్ ఆయిల్, 1383 గ్రాముల ఎండిఎంఏ, 1000 గ్రాముల ఓపీఎం చరాస్, 53 గ్రాముల పాపిస్ట్ర ను పట్టుకున్నామని తెలిపారు. 44 గ్రాముల హెరాయిన్‌తో పాటు 148 కేసులను రిజిస్టర్ చేసి 315 మంది నేరస్తులను అరెస్ట్ చేశామని చెప్పారు. అలాగే ఈవెంట్ ఆర్గనైజర్లు డీజే ప్లేయర్ల ట్రాక్ రికార్డు చెక్ చేసుకోవాలన్నారు. ఈవెంట్లలో డ్రగ్స్ వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నార్కోటిక్ బ్యూరో ఎస్పీ సాయి చైతన్య హెచ్చరించారు.70 లక్షల విలువ చేసే డ్రగ్స్ పట్టివేత...మరోవైపు సంగారెడ్డి జిల్లాలో భారీగా నిషేధిత ఎండీఎంఏ డ్రగ్స్‌ను పోలీసులు పట్టుకున్నారు. దీనిపై సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్ మీడియాతో మాట్లాడుతూ.. టీజీఎన్‌ఏబీ, సంగారెడ్డి పోలీసుల జాయింట్ ఆపరేషన్ నిర్వహించారని.. సుమారు 70 లక్షల విలువచేసే నిషేధిత ఎండీఎంఏ డ్రగ్స్‌ను పట్టుకున్నారని తెలిపారు. మహమ్మద్ సలీం, ముఖేష్ దుబే అనే ఇద్దరు డ్రగ్ ఫెడ్లర్స్‌ను అరెస్ట్ చేశారన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా కస్టమర్లకు డ్రగ్స్ సప్లై చేయడానికి నిందితులు వచ్చారని.. షేక్ అమీర్ అనే వ్యక్తికి 1000 గ్రాముల డ్రగ్స్‌ను అమ్మేందుకు ప్రయత్నం చేశారన్నారు. పక్కా సమాచారంతో ఇస్నాపూర్ వద్ద నిందితులను అరెస్టు చేశామన్నారు. ఢిల్లీలో ఉంటున్న నైజీరియన్‌లు జెమ్మి జెన్నీ అనే వ్యక్తులు వద్ద నుంచి నిందుతులు డ్రగ్స్ కొనుగోలు చేశారన్నారు. ముంబైకి చెందిన మరో వ్యక్తి రైస్ కాన్ అనే వ్యక్తి కూడా డ్రగ్స్‌ను నగరానికి తీసుకొచ్చి అమ్ముతున్నాడని నేరస్తులు తెలిపారన్నారు. నిందితులు వద్ద నుంచి కిలో ఎండిఎంఏ డ్రగ్స్‌తో పాటు నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులపై ఎన్‌డీపీఎస్ ఆక్ట్ కింద కేసు నమోదు చేశామన్నారు. పట్టుబడ్డ నిందితులపై గతంలో డ్రగ్స్ కేసులు ఉన్నాయన్నారు. ప్రజారవాణా మార్గం ద్వారా నిందితులు డ్రగ్స్‌ను హైదరాబాద్‌కు తీసుకువచ్చారని తెలిపారు. ఢిల్లీలో కిలో వెయ్యి రూపాయలకు కొనుగోలు చేసి హైదరాబాద్‌లో అత్యధిక ధరకు అమ్ముతున్నారన్నారు. వినియోగదారులను గుర్తించి వారిని కూడా అదుపులోకి తీసుకుంటామని సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్ స్పష్టంచేశారు.

## బిల్లుల ఆమోదం

**మొదటిపేజీ తరువాయి**

ప్రారంభం నుంచే అధికార, ప్రతిపక్షాల మధ్య వాడీ వేడీగా చర్చలు జరిగాయి. ఒకనొక సమయంలో శాసనసభలో యుద్ధవాతావరణమే నెలకొంది. కేటీఆర్‌పై కేసు నమోదు చేసిన రోజున.. అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రచ్చ రచ్చ చేశారు. ఇక అసెంబ్లీ సమావేశాల చివరి రోజున.. అల్లు అర్జున్ అరెస్ట్, పుష్ప 2 సినిమా విడుదల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందిన అంశాలపై హాట్ డిస్కషన్ నడిచింది. ఎనిమిది బిల్లులకు ఆమోదం..తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో నాలుగు అంశాలపై లఘు చర్చ జరిగింది. అలాగే 8 బిల్లులకు అసెంబ్లీ ఆమోద ముద్ర వేసింది. భూ భారతి 2024, పంచాయితీ రాజ్ చట్ట సవరణ బిల్లు, మున్సిపల్ చట్ట సవరణ బిల్లు, తెలంగాణ యూనివర్సిటీస్ చట్ట సవరణ బిల్లు, యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యూకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ చట్ట సవరణ బిల్లు, గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్ సవరణ బిల్లు, తెలంగాణ పేమెంట్స్ ఆఫ్ శాలరీస్ అండ్ పెన్షన్ అండ్ రిమూవల్ ఆఫ్ డిస్ క్వాలిఫికేషన్ సవరణ బిల్లు, జీహెచ్‌ఎంసీ సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది.ఇక అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర అప్పులపై లఘు చర్చ జరిగింది. రాష్ట్ర అప్పులపైనా లఘు చర్చ నిర్వహించారు. టూరిజం పాలసీ, గుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై చర్చించారు. సభలో ఔటర్ రింగ్ రోడ్డు లీజ్‌పై సిట్ విచారణకు ఆదేశించారు సీఎం రేవంత్ రెడ్డి.హాట్ డిస్కషన్ నడిచింది.దఎనిమిది బిల్లులకు ఆమోదం..తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో నాలుగు అంశాలపై లఘు చర్చ జరిగింది. అలాగే 8 బిల్లులకు అసెంబ్లీ ఆమోద ముద్ర వేసింది.

## స్వర్ణతాపడం కోసం రూ.1 లక్ష విరాళం అందజేస్తున్న శివరామకృష్ణ గౌడ్, స్వప్న దంపతులు

### స్వర్ణతాపడం కోసం రూ.1 లక్ష విరాళం

**యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్:**
యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి గర్భగుడి విమాన గోపురానికి ఏర్పాటు చేసే స్వర్ణతాపడం కోసం విరాళాలు వెల్లువలా వస్తున్నాయి. ఇందులో భాగంగా శనివారం హైదరాబాద్ కు చెందిన అగ్గనూరు శివరామకృష్ణ గౌడ్, స్వప్న దంపతులు బంగారు తాపడం కోసం రూ.1 లక్ష విరాళంగా ఇచ్చారు. ఆలయ ఈవో భాస్కర్ రావు చేతుల మీదుగా దాతలు విరాళానికి సంబంధించిన చెక్కును ఆలయానికి సమర్పించారు. అదేవిధంగా మిర్యాలగూడకు చెందిన సైదిరెడ్డి నిత్యాన్నదానం కోసం 2 వేల కిలోల బియ్యాన్ని ఆలయానికి విరాళంగా ఇచ్చారు. అనంతరం దాతలు గర్భగుడిలో స్వయంభూ నారసింహుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి లడ్డూప్రసాదం అందజేశారు.



## అల్లు అర్జున్‌పై అక్బరుద్దీన్ ఒవైసీ సంచలన కామెంట్స్..

**మొదటిపేజీ తరువాయి**

భూ భూరతి 2024, పంచాయితీ రాజ్ చట్ట సవరణ బిల్లు, మున్సిపల్ చట్ట సవరణ బిల్లు, తెలంగాణ యూనివర్సిటీస్ చట్ట సవరణ బిల్లు, యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యూకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ చట్ట సవరణ బిల్లు, గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్ సవరణ బిల్లు, తెలంగాణ పేమెంట్స్ ఆఫ్ శాలరీస్ అండ్ పెన్షన్ అండ్ రిమూవల్ ఆఫ్ డిస్ క్వాలిఫికేషన్ సవరణ బిల్లు, జీహెచ్‌ఎంసీ సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది.ఇక అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర అప్పులపై లఘు చర్చ జరిగింది. రాష్ట్ర అప్పులపైనా లఘు చర్చ నిర్వహించారు. టూరిజం పాలసీ, గుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై చర్చించారు. సభలో ఔటర్ రింగ్ రోడ్డు లీజ్‌పై సిట్ విచారణకు ఆదేశించారు సీఎం రేవంత్ రెడ్డి. సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ మృతి చెందినా హీరో సినిమాను చూసి వెళ్లారని విమర్శించారు. దుర్ఘటనపై బాధ్యత లేకుండా సినిమా చూసి వెళ్లేటప్పుడు అభిమానులకు చెయ్యి ఊపుతూ వెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అల్లు అర్జున్ బాధ్యతారహిత్యంగా వ్యవహరించారని విమర్శించారు. ఇలాంటి ఘటనలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని అక్బరుద్దీన్ డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.ఎమ్మెల్యే అక్బరుద్దీన్ కామెంట్స్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం స్పందించారు. సంధ్య థియేటర్ ఘటన విషయంలో చాలా సీరియస్‌గా ఉన్నట్లు స్పష్టం చేశారు. అంతేకాదు.. ఆ ఘటనను తప్పు పడుతూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సినీ నటుడిని అరెస్ట్ చేస్తే చాలా రాద్ధాంతం చేశారని.. అంత రాద్ధాంతం చేయాల్సిన అవసరం ఏంటని సీఎం ప్రశ్నించారు. సంధ్య థియేటర్ ఘటనపై విచారణ కొనసాగుతోందన్నారు. డిసెంబర్ 2వ తేదీన పోలీసులకు సంధ్య థియేటర్ యాజమాన్యం బందోబస్తు కావాలంటూ దరఖాస్తు చేసిందని సీఎం వివరించారు. హీరో, హీరోయిన్, సినీ నిర్మాణ సిబ్బంది వస్తారని అందులో పేర్కొన్నట్లు చెప్పారు.అయితే, థియేటర్ యాజమాన్యం చేసిన అభ్యర్థనను పోలీసులు తిరస్కరించారని సీఎం గుర్తు చేశారు. సంధ్య థియేటర్ పరిసరాల పరిస్థితుల దృష్ట్యా.. సెలబ్రిటీలకు భద్రత ఇచ్చే పరిస్థితి లేదని చెప్పారన్నారు. దరఖాస్తు తిరస్కరించినా సెలబ్రిటీలు థియేటర్‌కు వచ్చారన్నారు. అల్లు అర్జున్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. అల్లు అర్జున్ రోడ్ షో చేస్తూ థియేటర్‌కు వచ్చారని.. అభిమానులు ఎగబడటంతో తొక్కిసలాట జరిగిందని సీఎం రేవంత్ తెలిపారు.ఈ తొక్కిసలాటలో రేవతి అనే మహిళ చనిపోయారని సీఎం వివరించారు. ఇదే ఘటనలో తీవ్రంగా గాయపడిన రేవతి కొడుకు చావుబతుకుల్లో ఉన్నాడన్నారు. ఇద్దరు చనిపోయారని పోలీసులు చెప్పినా సినిమా చూసి.. అల్లు అర్జున్ రూఫ్‌టాప్‌పై చేతులు ఊపుతూ వెళ్లారంటూ సీఎం నిప్పులు చెరిగారు. బాధితులను పరామర్శించేందుకు కూడా హీరో వెళ్లలేదన్నారు. అల్లు అర్జున్‌కు ఏమైందని.. సెలబ్రిటీలు పరామర్శకు వెళ్తున్నారంటూ సీఎం రేవంత్ ప్రశ్నించారు.

## కొండలు, గుట్టలు, లే అవుట్లకు రైతు భరోసా ఇవ్వాలా..

**మొదటిపేజీ తరువాయి**

పుస్తకాలు చదివినవారు వచ్చి రైతు భరోసాపై సలహా ఇస్తారు అనుకున్నామని అన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుని రైతు భరోసా ఇవ్వాలని చెప్పడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. వారు కాదు తమకు ఆదర్శమని... వాళ్లను ఆదర్శంగా తీసుకుంటే తాము ఇక్కడ ఉండేవారం కాదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు.2023లో ఓడిపోయారు, ఆ తర్వాత డిపాజిట్లు పోయాయని... ఇకముందు ఊడ్చుకు పోతారని విమర్శించారు. వ్యవసాయ దారులు తమకు ఆదర్శమని ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ చిత్ర, విచిత్ర వ్యవహారాలను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. రైతు భరోసా ఎవరికి ఇవ్వాలో సూచనలు ఇవ్వాలని అన్నారు. అబద్ధాల సంఘం అధ్యక్షుడు సభకు రాలేదని ఎద్దేవా చేశారు. ఉపాధ్యక్షుడు సభకు వచ్చి రైతు ఆత్మహత్యలపై అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు.2014లో 898 మంది, 2015లో 1358, 2016లో 632 మంది మొత్తంగా 3వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. 2014 నుంచి16 మధ్య %చీజ=దీ% ప్రకారం రైతు ఆత్మహత్యల్లో భారతదేశం రెండో స్థానంలో ఉందన్నారు. 2019లో డిసెంబర్‌లో కేంద్ర మంత్రి ఇచ్చిన సమాధానమిదని.. ఇది అందరూ తలదించుకునే విషయమని చెప్పారు. దీన్ని కూడా కొంతమంది గొప్పగా చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓడినా మనుషులు మారలేదని... మాటలు మారడం లేదని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో వెనక్కి తిరిగి చూసుకుంటే ఏం జరిగిందో తెలుస్తుందని అన్నారు. వాళ్ల పదేళ్ల పాలనలో చేసిన రుణమాఫీ రూ.16, 909 వేల కోట్లు అని చెప్పారు. వారిచ్చింది వడ్డీకే సరిపోయిందన్నారు. అసలు అలాగే ఉందని... రూ.21 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## అబద్దాల సంఘం అధ్యక్షుడు ఎక్కడ..

రొమింగ్ న్యూస్ **ప్రతినిధి- హైదరాబాద్**

సంక్రాంతి తర్వాత రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ప్రకటించారు. అన్ని పార్టీలు, ప్రతిపక్ష సభ్యుల అభిప్రాయాలు తీసుకుని రైతు భరోసా పథకం విధివిధానాలు రూపొందించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందని తెలిపారు. విధివిధానాలు రూపొందించి రైతు భరోసా మార్గదర్శకాలను త్వరలోనే విడుదల చేస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేసిన రైతుబంధు పథకంలో.. వ్యవసాయం చేసేవారికి వారికి పెట్టుబడి సహాయం అని స్పష్టంగా పేర్కొందని చెప్పారు. గత బీఆర్ఎస్‌ప్రభుత్వం గొప్పలకు పోవడం వల్ల అనర్హులకు ఆశించినంత లాభం చేకూరలేదన్నారు. సాగుచేయని భూములకు రూ. 22,606 కోట్లు రైతుబంధు ద్వారా అందిందన్నారు. లే అవుట్‌లకు, రాజీవ్ రహదారి భూములకు, శ్రీశైలం హైవే, క్రషర్లు, మైనింగ్ భూములకు రైతు బంధు సహాయం అందించారని సీఎం రేవంత్ రెడ్డి శాసనసభలో తెలిపారు.దొంగ పాస్ పుస్తకాలతో రైతుబంధు..గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొందరు దొంగ పాస్ పుస్తకాలు తయారు చేసి రైతుబంధు సహాయం పొందారని గుర్తుచేశారు. గత ప్రభుత్వ పెద్దల అనుచరులు, బంధువుల పేర్లతో రూ.వేల కోట్ల ప్రభుత్వ సొమ్మును కొల్లగొట్టారని ఆరోపించారు. 80వేల పుస్తకాలు చదివినవారు వచ్చి రైతు భరోసాపై సలహా ఇస్తారనుకున్నామంటూ కేసీఆర్‌పై సెటైర్లు వేశారు. మీరు కాదు మాకు ఆదర్శం.. మిమ్మల్ని ఆదర్శంగా తీసుకుంటే మేము ఇక్కడ ఉండేవారం కాదంటూ కేసీఆర్‌నుద్దేశించి వ్యాఖ్యానించారు. వ్యవసాయ దారులు మాకు ఆదర్శం. బీఆర్ఎస్ చిత్ర, విచిత్ర వ్యవహారాలను ప్రజలు గమనిస్తున్నారు. రైతు భరోసా ఎవరికి ఇవ్వాలో మీ సూచనలు చెప్పండి. అబద్దాల సంఘం అధ్యక్షుడు సభకు రాలేదు. ఉపాధ్యక్షుడు సభకు వచ్చి రైతు ఆత్మహత్యల పై అబద్ధాలు చెబుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ నేతలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతు ఆత్మహత్యల్లో భారతదేశం రెండో స్థానంలో..“2014లో 898 మంది, 2015లో 1358, 2016లో 632 మంది మొత్తంగా 3వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని రేవంత్ రెడ్డి శాసనసభలో తెలిపారు. 2014 నుంచి16 మధ్య %చీజ=దీ% ప్రకారం రైతు ఆత్మహత్యల్లో భారతదేశం రెండో స్థానంలో ఉందన్నారు.

## శ్రీతేజ్ కుటుంబానికి భారీ ఆర్థికసాయం ప్రకటించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి..



రొమింగ్ న్యూస్ **ప్రతినిధి- హైదరాబాద్**

సంధ్యా థియేటర్ ఘటనలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న బాలుడు శ్రీతేజ్ కుటుంబానికి రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రూ.25 లక్షల ఆర్థికసాయం ప్రకటించారు. అసెంబ్లీ సాక్షిగా తన కుమారుడు ప్రతీక్ ఫౌండేషన్ పేరు మీద రూ.25 లక్షల చెక్కును బాధిత కుటుంబానికి ఇవ్వనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి తెలియజేశారు. మరికాసేపట్లో ఆస్పత్రికి వెళ్లి బాలుడి తండ్రికి చెక్కు అందజేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి మంత్రి తెలుకోనున్నారు. అలాగే బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పనున్నారు.సీఎం ఆగ్రహం..కాగా, సంధ్యా థియేటర్ ఘటనపై తెలంగాణ అసెంబ్లీలో నేడు సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌పై ముఖ్యమంత్రి మండిపడ్డారు. నటుడు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అల్లు అర్జున్ ఒక్కరోజు జైలుకు వెళ్లినందుకే సినీ ప్రముఖులు, రాజకీయ నేతలు పెద్దఎత్తున వెళ్లి పరామర్శించారని సీఎం ఆగ్రహించారు. కానీ తొక్కిసలాటలో గాయపడి మృతిచెందిన రేవతి కుటుంబాన్ని ఇంతవరకూ ఏ నేతా పరామర్శించలేదని సీఎం మండిపడ్డారు. రేవతి కుమారుడు శ్రీతేజ్ ఇప్పటికీ ప్రాణాలతో పోరాడుతున్నాడని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అల్లు అర్జున్‌ను అరెస్టు చేస్తే విమర్శలు చేసిన వారంతా బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు ఎందుకు వెళ్లలేదని అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఈ సందర్భంగా సినిమా ఇండస్ట్రీకి సీఎం మాస్ వార్నింగ్ ఇచ్చారు. ఇకపై టికెట్ ధరల పెంపు, బెనిఫిట్‌షోలు ఉండవని స్పష్టం చేశారు. తాను సీఎంగా ఉన్నంత కాలం అనుమతి ఇచ్చేది లేదని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నంత కాలం సినిమా వాళ్ల ఆటలు సాగనివ్వనని హెచ్చరించారు. సినిమా వాళ్లు వ్యాపారాలు చేసుకోవాలని, అంతేకాని మనుషుల ప్రాణాలతో చెలగాటం ఆడాలని చూస్తే ఊరుకోమని మండిపడ్డారు. అల్లు అర్జున్‌ను అరెస్టు చేయడంతో కొన్ని రాజకీయ పార్టీల నేతలు తనపై అనేక ఆరోపణలు చేశారని సీఎం మండిపడ్డారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం
22 డిసెంబర్ 2024







# యాదగిరిగుట్టలో నిత్య పూజల కోలాహలం

## ఆరవ రోజుకు చేరిన ధనుర్మాసోత్సవాలు -శ్రీవారి ఖజానాకు రూ. 28,25,011 ఆదాయం









**యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్:**
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో శనివారం నిత్య పూజ కైంకర్యాలు ఘనంగా జరిగాయి. భక్తులు ఉదయం నుంచి స్వామివారిని దర్శించుకోవడానికి బారులు తీరారు. 3.30 గంటలకు మొదలైన పూజా కార్యక్రమాలు... సుప్రభాత సేవ, నిత్య కళ్యాణం, జోడు సేవల వరకు కొలాహలంగా కొనసాగాయి. శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజలు కొండకింద పెద్ద ఎత్తున జరిగాయి. వివిధ విభాగాల ద్వారా శ్రీవారి ఖజానాకు రూ. 28,25,011 ఆదాయం సమకూరింది.

### ఆరో రోజుకు చేరిన ధనుర్మాస ఉత్సవాలు

శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో అత్యంత వైభవోపేతముగా నిర్వహిస్తున్నటువంటి ధనుర్మాస ఉత్సవాలు ఆరో రోజుకు చేరుకున్నాయి.ఆరవ రోజు పాశురంలో"పుళ్ళుం శిలంబిన కాణ్%ా%..ఉళ్ళం పుగుందు కుళిర్?ందేలోరెంబావాయ్ అని ఆండాలు అమ్మవారు శ్రీకృష్ణ పరమాత్మను వేడుకునే సందర్భం.భగవద్ కైంకర్యం లో అప్పుడే ప్రవేశించిన సౌందర్యవతి ఆయన గోపాంగనను మిత్ర సమూహములోకి చేర్చుకున్నారు. పక్షులకు ఉండబడే కాల జ్ఞానం తూచా తప్పకుండ పాటిస్తాయి అలానే మనము కూడా ఈ కాలాన్ని వృధా చేయక మంచి జ్ఞానాన్ని సంపాదించుకోవాలి. శకటాసుర సంహారం, పూతనా సంహారాన్ని ఈ పాశురం లో వర్ణించారు.అగ్గనూరు శివరామ కృష్ణ గౌడ్, స్వప్న ఎన్ఆర్ఐ దంపతులు ఈఓ భాస్కర రావుకు దివ్య విమాన గోపురమునకు బంగారు తాపడము పనుల నిమిత్తము రూ. 1,00,000/- చెక్కు అందజేశారు.సైదిరెడ్డి , మిర్యాలగూడా వాస్తవ్యులు శ్రీ స్వామి వారి నిత్యాన్నదాన పథకమునకు 2000 కిలోల బియ్యము విరాళముగా అందజేశారు.

వివిధ విభాగాల నుంచి శ్రీవారి ఖజానాకు రూ. 28, 25,011 ఆదాయం

శ్రీస్వామి వారికి వివిధ విభాగాల నుంచి రూ. 28,25,011 ఆదాయంగా సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎన్. భాస్కరరావు ప్రకటించారు. శ్రీ స్వామి వారికి 1080 మంది భక్తులు తలనీలాలు సమర్పించారని చెప్పారు.

కళ్యాణ కట్ట 54,000/-
ప్రధాన బుకింగ్ 1,71,850/-
కైంకర్యములు 2,000/-
సుప్రభాతం 7,700 /-
బ్రేక్ దర్శనం 3,23,100/-
వ్రతాలు 1,28,000/-
వాహన పూజలు 7,000 /-
%ఎ%ా% దర్శనం 4,65,000/-
ప్రచారశాఖ 56,450/-
పాతగుట్ట 19,790/-
కొండపైకి వాహన ప్రవేశం 3,50,000/-
యాదఋషి నిలయం 82,638/-
సువర్ణ పుష్పార్చన 78,800/-
శివాలయం 11,600/-
శాశ్వత పూజలు 25,000 /-
పుష్కరిణ 1,650/-
ప్రసాదవిక్రయం 8,80,760/-
లాకర్స్ 160/-
అన్నదానం 97,610/-
విమాన గోపురం 5,617/-
లీజెస్ 56,286

కొండపై కొనసాగుతున్న సాంస్కృతిక కార్యక్రమాలు ఈరోజు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం %ఎ.ా.ా% నృత్య కళాక్షేత్రం హరిత విష్ణు శిష్య బృందం ( హనుమకొండ)లి వారిచే కూచిపూడి నృత్యం దర్శించారు. అదేవిధంగా(శ్రీ తనిష్క మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమి మాధవి లత శిష్య బృందం (హైదారాబాద్)లి వారిచే భరతనాట్యం నిర్వహించారు.



# బోడుప్పల్ లోటస్ ల్యాప్‌లో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు







**బోడుప్పల్, రోమింగ్ న్యూస్:**
లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్, బోడుప్పల్ బ్రాంచ్‌లో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్, బోడుప్పల్ బ్రాంచ్‌లో జాతీయ గణిత దినోత్సవం ప్రదర్శనాత్మకంగా, ఉత్సాహభరితంగా నిర్వహించారు. ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ స్ఫూర్తిని పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ గ్రీన్ అంబాసడర్ డాక్టర్ విద్యారత్న కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి విద్యార్థులను ప్రోత్సహిస్తూ గణిత శాస్త్రం జీవన పాఠంలో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. వారి ఉనికి ఈ కార్యక్రమానికి ఎంతో గొప్పతనాన్ని అందించింది.వేడుకలు వేడుకల మధ్య ప్రారంభమయ్యాయి. విద్యార్థులు తమ ప్రతిభను చూపిస్తూ నిర్వహించిన కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి:

1. గణిత ప్రాజెక్టుల ప్రదర్శన: నర్సరీ నుండి 9వ తరగతి వరకు విద్యార్థులు గణితంపై తమ అవగాహనను ఆవిష్కరించారు. ప్రాజెక్టులు గణిత శాస్త్రం యొక్క అనేక విభాగాల్లో, ముఖ్యంగా ఆర్కిటెక్చర్, సైన్స్ మరియు టెక్నాలజీ రంగాల్లో ఆచరణాత్మక ఉపయోగాలను చూపించాయి.
2. సాంస్కృతిక ప్రదర్శనలు: గణితాన్ని ప్రతిరోజూ మన జీవితంలో భాగంగా ఎలా ఉపయోగిస్తున్నామో చూపే నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.
3. విద్యార్థుల ప్రదర్శనలు: జీరో యొక్క ప్రాముఖ్యత, చతురస్రాలు, సంఖ్యా వ్యవస్థలు మొదలైన అంశాలను విద్యార్థులు ఆసక్తికరంగా వివరించారు. గణితం ప్రతి దినచర్యలో ఏ రీతిగా కీలకమో ఉదాహరణలతో వివరించారు, ఇలా వారు గణితంపై తమ అంచనాలను వినూత్నంగా ఆవిష్కరించారు.
4. ఇంటరాక్టివ్ గేమ్స్ %డ% పజిల్స్: గణితంపై ప్రేమను పెంపొందించేలా పజిల్స్, రిడిల్స్ మరియు గేమ్స్ నిర్వహించబడ్డాయి. కార్యక్రమం చివర్లో విజేతలకు బహుమతులు అందించి వారి ప్రతిభను అభినందించారు. ఈ వేడుక గణిత శాస్త్రం పాఠశాల విద్యను దాటి జీవితంలో ప్రతి రంగంలోనూ ముఖ్యమని గుర్తు చేసింది.లౌటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచేందుకు, గణితంపై ప్రేమను నెలకొల్పేందుకు నిరంతరం కృషి చేస్తుంది. "గణితం ప్రతి రంగానికి మూలం" అన్న సందేశంతో జాతీయ గణిత దినోత్సవం విజయవంతమైంది.








# హెచ్-1బీ రూల్స్ సరళతరం



అగ్రరాజ్యం అమెరికాలో ఉద్యోగం చేయాలని కలలు కనే భారతీయులకు ఇదో తీపికబురు! అమెరికాలోని కంపెనీలు విదేశీ నిపుణులను సులభంగా నియమించు కునే అవకాశం కల్పిస్తూ జో బైడెన్ అగ్రరాజ్యం అమెరికాలో ఉద్యోగం చేయాలని కలలు కనే భారతీయులకు ఇదో తీపికబురు! అమెరికాలోని కంపెనీలు విదేశీ నిపుణులను సులభంగా నియమించుకునే అవకాశం కల్పిస్తూ జో బైడెన్ ప్రభుత్వం వీసా నిబంధనలను సరళతరం చేసింది. ఎఫ్-1 స్టూడెంట్ వీసాలను హెచ్-1బీ వీసాలుగా సులభంగా మార్చుకునే అవకాశం కల్పించింది. ఫలితంగా లక్షల మంది భారత ఐటీ నిపుణుల అమెరికా కల సాకారం కానుంది. ప్రస్తుతం ఉన్న హెచ్-1బీ వీసాలు నాన్-ఇమ్మిగ్రెంట్ వీసాలు. వీటి ద్వారా అమెరికా కంపెనీలు విదేశీ నిపుణులను ప్రత్యేకమైన పనులకు నియమించుకుంటున్నాయి. ఏటా ఇలా భారత్, చైనా సహా విదేశాల నుంచి వేల మందిని ఐటీ కంపెనీలు తీసుకుంటున్నాయి. ఇప్పుడు చేసిన వీసా నిబంధనల సరళీకరణతో మరింత మందికి అవకాశం కల్పించే చాన్స్ ఉందని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ(డీహెచ్ఎస్) ప్రకటించింది. తాజా సరళీకరణ ప్రకారం లాభాపేక్ష లేని సంస్థలు, ప్రభుత్వ పరిశోధన సంస్థల నిర్వచనం, నిబంధనల్లో మార్పు చేశారు. ఆ యా సంస్థలు ఇక నుంచి వార్షిక హెచ్-1బీ వీసాల చట్టపరమైన పరిమితి నుంచి మినహాయింపు పొందను న్నాయి. ప్రస్తుతం చట్ట బద్ధంగా ఏడాదికి 65 వేల హెచ్-1బీ వీసాలను అనుమతిస్తున్నారు. అడ్వాన్స్ డిగ్రీలు ఉన్న మరో 20 వేల మందికి ఇస్తున్నారు. అయితే, ఇక నుంచి పలు సంస్థలను ఈ పరిమితి నుంచి మినహా యించనున్నారు. ఎఫ్-1 వీసాలపై ఉన్న విద్యా ర్థులకు కూడా ఈ నిబంధన వర్తించనుంది. ఇక, గతం లోనే హెచ్-1బీ వీసాలు కలిగి ఉన్న వారి పౌరసత్వం, ఇమ్మిగ్రేషన్‌కు సంబంధించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించనున్నారు. ఈ నిబంధనలు జనవరి 17 నుంచి అమల్లోకి రానున్నాయి. ఇప్పటి వరకు హెచ్-1బీ వీసాలను లాటరీ విధానంలో ఏటా ఒకసారి(ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో) ఇస్తున్నారు. దీంతో ఎంతో మంది ఆశావహులు ఈ లాటరీ తగలక నీరుగారుతున్నారు. ఇప్పుడు నిబంధనల సరళీ కరణతో ఎక్కువ మంది అవకాశం లభించనుంది.

# 18 వేల మంది భారతీయుల మెడపై.. ట్రంప్ సర్కారు బహిష్కరణ కత్తి!



అమెరికాలో వచ్చే నెలలో కొలువుదీరనున్న డొనాల్డ్ ట్రంప్ సర్కారు.. అక్రమ వలసదారులపై దృష్టి సారించింది. తప్పుడు పత్రాలతో అమెరికాకు వచ్చిన వారి చిట్టాను సిద్ధం చేసింది. ఈ కోవలో 14.45 లక్షల మంది ఉండగా.. వీరిలో భారతీయుల సంఖ్య 17,940. వీరందరినీ భారత్‌కు తిప్పి పంపే (బహిష్కరణ/డీపోర్టేషన్) ఏర్పాట్లు జరుగుతున్నట్లు అమెరికా ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్(ఐసీఈ) వెల్లడించింది. ట్రంప్ కూడా ఇటీవల టైమ్ మ్యాగజీన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని ప్రస్తావించారు. మిలటరీ (నేషనల్ గార్డ్స్)ను సాధారణంగా ఇలాంటి పనులకు వినియోగించరు కదా? అని టైమ్ ప్రతినిధి ప్రశ్నించగా.. "అమెరికాలోకి అక్రమంగా చొరబాట్లు జరిగాయి. ఇది అమెరికాపై దురాక్రమణగా భావిస్తాం. పలు దేశాలు ఈ విషయంలో మాకు సహకరించడం లేదు. మేము గుర్తించిన వ్యక్తుల పౌరసత్వం వివరాలు అడిగాం. కానీ, స్పందన లేదు.అలాంటి 15 దేశాలను 'సహకరించడం లేదు' అనే జాబితాలో పెట్టాం. ఆ దేశాలు సహకరించకపోతే.. నేషనల్ గార్డ్స్ సాయంతో వారిని తిప్పి పంపుతాం" అని అన్నారు. కాగా.. భారత్ కూడా బహిష్కరణ కోసం 18 వేల మంది వివరాలు అడిగితే.. ఇవ్వడం లేదని ఐసీఈ పేర్కొంది. అమెరికాలో తప్పుడు పత్రాలతో నివసిస్తున్న భారతీయుల్లో ఎక్కువగా పంజాబ్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారున్నట్లు వివరించింది. పాకిస్థాన్, చైనా, ఇరాన్, వెనెజువెల నుంచి సహకారం అందడం లేదని తెలిపింది. మరోవైపు, డొనాల్డ్ ట్రంప్‌కు కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. క్రిమినల్ కేసులేవీ లేకుండా అధ్యక్ష పీఠంపై కూర్చోవాలనే ఆశకు కోర్టు నిర్ణయంతో బ్రేక్ పడింది. అధ్యక్షుడికి ప్రాసిక్యూషన్ నుంచి రక్షణ ఉంటుందని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఆధారంగా హష్ మనీ కేసులో తీర్పును కొట్టివేయాలని తాజాగా ట్రంప్ పిటిషన్ దాఖలు చేశారు.

# రండి..! శ్వేత సౌధం పిలుస్తోంది..! సంస్కృతి, చరిత్ర, ప్రకృతి సౌందర్యంలో మునిగిపోండి! - ప్రధాని మోదీ



కచ్‌లోని రణ్ ఉత్సవ్ అనుభవాన్ని పంచుకుంటూ, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ విశిష్టమైన పండుగలో పాల్గొనవలసిందిగా దేశప్రజలను ఆహ్వానించారు. వైట్ రాన్ అతీంద్రియ సౌందర్యం, గొప్ప సంస్కృతి, చరిత్రను అనుభవించడానికి ప్రధాని మోదీ వ్యక్తిగత ఆహ్వానాన్ని అందించారు. డిసెంబర్ న ప్రారంభమైన ఈ సంవత్సరం రణ్ ఉత్సవ్ 28 ఫిబ్రవరి 2025 వరకు కొనసాగుతాయి. భారతదేశపు పశ్చిమ అంచున ఉన్న రణ్ ఆఫ్ కచ్, దేశ వారసత్వంతో ప్రపంచాన్ని మంత్రముగ్దులను చేస్తుంది. వైట్ రాన్ మరపురాని అనుభవాన్ని పంచుకుంటూ, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల రోజుల పండుగకు దేశాన్ని ఆహ్వానించారు. కచ్ వారసత్వాన్ని తెలుసుకునేందుకు, అర్థం చేసుకోవడానికి ఇక్కడ జరుగుతున్న ఉత్సవాలకు రావాలని ప్రధాని మోదీ దేశ ప్రజలను ఆహ్వానించారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, లింక్డ్ఇన్ సైట్‌లో రాసిన తన కథనంలో, వైట్ రాన్ ఆఫ్ కచ్ ఎలా ఆకర్షితులవుతుందో చెప్పారు. శ్వేత ప్రపంచం పిలుస్తోంది అంటూ రాసుకొచ్చారు! ఒక మరపురాని అనుభవం మీ కోసం వేచి ఉంది! రండి, సంస్కృతి, చరిత్ర, ఉత్కంఠభరితమైన ప్రకృతి సౌందర్యం, అద్వితీయమైన సమ్మేళనంలో మునిగిపోండి! అంటూ ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.ప్రధాని మోదీ తన కథనంలో ఇలా వ్రాశారు.. భారతదేశానికి పశ్చిమాన ఉన్న కచ్, శక్తివంతమైన వారసత్వంతో మంత్రముగ్దులను చేసే భూమి. కచ్‌లో ఐకానిక్ వైట్ రాన్ ఉంది. ఇది చంద్రకాంతిలో మెరిసిపోయే విశాలమైన ఉప్పు ఎడారి. ఇది మరో ప్రపంచపు అనుభవాన్ని అందిస్తుంది. ఇది గొప్ప కళలు, చేతివృత్తులకు ప్రసిద్ధి చెందింది. ముఖ్యంగా అత్యంత ఆతిథ్యం ఇచ్చే వ్యక్తులకు నిలయం. వారి మూలాల గురించి గుర్తు చేసుకుంటూ గర్విస్తుంది. ప్రపంచంతో కనెక్ట్ అవ్వడానికి ఆసక్తిగా ఎదురు చూస్తోంది అంటూ వెల్లడించారు.రణ్ ఉత్సవ్ ఫిబ్రవరి 28 వరకు కొనసాగుతుంది.

బస చేయడానికి టెంట్ సిటీ కూడా అందుబాటులో ఉంది. ప్రతి సంవత్సరం, కచ్‌లోని స్వచ్ఛమైన మనషుల ఐకానిక్ రణ్ ఉత్సవ్ కోసం తమ తలుపులు తెరుస్తారు అంటూ ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ ప్రాంతం ప్రత్యేకత, ఉత్కంఠభరితమైన అందం, శాశ్వతమైన స్ఫూర్తితో నాలుగు నెలల పాటు జరిగే ఉత్సవం. కచ్‌ని సందర్శించి, రణ్ ఉత్సవ్‌ను ఆస్వాదించమని కష్టపడి పనిచేసే నిపుణులు, కుటుంబ సభ్యులకు వ్యక్తిగత ఆహ్వానాన్ని తెలియజేస్తున్నాను అంటూ ప్రధాని మోదీ రాసుకొచ్చారు. 1, డిసెంబర్ 2024న ప్రారంభమైన ఈ సంవత్సరం రణ్ ఉత్సవ్ 28 ఫిబ్రవరి 2025 వరకు కొనసాగుతుంది. ఈ ఉత్సవ్‌లోని టెంట్ సిటీ మార్చి 2025 వరకు తెరిచి ఉంటుంది.

రణ్ ఉత్సవ్ జీవితకాల అనుభూతిని ఇస్తుందని అందరికీ హామీ ఇస్తున్నానంటూ రాసుకొచ్చిన ప్రధాని, డేరా నగరం వైట్ రాన్ అద్భుతమైన బ్యాక్‌డ్రాప్‌లో సౌకర్యవంతమైన బసను నిర్ధారిస్తుందని అన్నారు. విశ్రాంతి తీసుకోవాల నుకునే వారికి ఇది ఉత్తమమైన ప్రదేశం. చరిత్ర, సంస్కృతికి సంబంధించిన కొత్త అంశాలను కనుగొనాలనుకునే వారికి ఇక్కడ పుష్కలంగా ఉన్నాయన్నారు ప్రధాని. యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ (సింధు లోయ నాగరికతతో ముడిపడి ఉంది) ధోలవీర సందర్శనతో మన ప్రాచీన గతంతో కనెక్ట్ అవ్వండి. విజయ్ విలాస్ ప్యాలెస్, కాలా డంగర్ సందర్శించడం ద్వారా ప్రకృతితో మమేకమవుతారు. తెల్ల ఉప్పు మైదానాలతో చుట్టుముట్టబడిన 'రోడ్ టు హెవెన్' భారతదేశంలోని అత్యంత అందమైన రహదారి. ఇది దాదాపు 30 కిలోమీటర్ల పొడవు ఉంటుంది. ఖవ్రాను ధోలావిరాను కలుపుతుంది. లఖ్‌పత్ కోటలో అద్భుతమైన సంస్కృతి ప్రతిబింబిస్తుంది.మాతా నో మద్ ఆషాపురా ఆలయంలో ప్రార్థనలు చేయడం ద్వారా ఆధ్యాత్మిక ఉల్లాసాన్ని పొందవచ్చు. క్రాంతి తీర్థంలోని శ్యామ్‌జీ కృష్ణవర్మ మెమోరియల్‌లో నివాళులర్పించడం ద్వారా మన స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న వారిని స్మరించుకోవచ్చు. ముఖ్యంగా, కచ్ హస్తకళలు ప్రత్యేకమైన ప్రపంచానికి తీసుకెళ్తాయి. ఇక్కడి ప్రతి ఉత్పత్తి ప్రత్యేకమై.కచ్ ప్రజల ప్రతిభను సూచిస్తుంది అంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, తన లింక్డ్ఇన్ సైట్‌లో పేర్కొన్నారు.

# కెనడాలో శాశ్వత నివాసానికి దరఖాస్తులు



తమ దేశానికి వలసల సంఖ్యను పెంచడానికి కెనడా సిద్ధమైంది. ప్రొవిన్షియల్ నామినీ ప్రోగ్రామ్ (పీఎన్‌పీ) కింద విదేశీ పౌరులు శాశ్వత నివాస హోదా పొందేందుకు ట్రూడో ప్రభుత్వం అవకాశం కల్పించింది. తమ దేశానికి వలసల సంఖ్యను పెంచడానికి కెనడా సిద్ధమైంది. ప్రొవిన్షియల్ నామినీ ప్రోగ్రామ్ (పీఎన్‌పీ) కింద విదేశీ పౌరులు శాశ్వత నివాస హోదా పొందేందుకు ట్రూడో ప్రభుత్వం అవకాశం కల్పించింది. దీనికోసం ఎక్స్‌ప్రెస్ ఎంట్రీ సిస్టమ్ (ఈఈఎస్) ద్వారా మొత్తం 1,085 మంది నుంచి దరఖాస్తులు ఆహ్వానించింది. ఈ మేరకు కెనడా వలసలు, శరణార్థులు, పౌరసత్వ శాఖ(ఐఆర్‌సీసీ) ఈ నెల 16న ప్రకటన విడుదల చేసింది. ఇదే కార్యక్రమం కింద ఈ నెల 2న 672 మంది నుంచి దరఖాస్తులు స్వీకరిం చింది. తాజా నిర్ణయంతో కెనడాలో శాశ్వత నివాసం పొందాలని భావించే భారతీయ వృత్తి నిపుణులకు బారీ లబ్ధి చేకూరుతుందని భావిస్తున్నారు. విదేశీ పౌరులు నిర్దిష్ట ప్రావిన్స్‌లో నివసించడానికి, పనిచేయడానికి పీఎన్‌పీ అనుమతిస్తుంది.

# ఈ సంవత్సరంలో ప్రపంచ స్థాయిలో దృష్టిని ఆకర్షించిన ఇస్రో సాధించిన విజయాలు ఇవే..



మనమందరం ఈ సంవత్సరం చివరి నెలలోకి ప్రవేశించాము. దీంతో 2024కి వీడ్కోలు చెప్పే సమయం వచ్చేసింది. మరికొన్ని రోజుల్లో కొత్త సంవత్సరంలో అడుగు పెట్టనున్నాం. ఇప్పటికే కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేందుకు చాలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. అయితే ఈ ఏడాది కూడా ఇండియన్ స్పేస్ ఏజెన్సీ ఇప్పటికే అంతరిక్షంలో ఎన్నో చారిత్రాత్మక విజయాలు సాధించి భారతీయులు గర్వపడేలా చేసింది. 2024లో ఇస్రో సాధించిన విజయాలు ఏమిటి? ఏయే శాటిలైట్‌లను అంతరిక్షంలోకి విజయవంతంగా ప్రయోగించారో పూర్తి సమాచారం.భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) భారతదేశానికి గర్వకారణం. గత సంవత్సరం చంద్రయాన్ 3 విజయవంతంగా ల్యాండింగ్ చేయడంతో పాటు అనేక ముఖ్యమైన విజయాలతో ఇస్రో అంతర్జాతీయంగా గుర్తింపు పొందింది. అయితే ఇస్రో 2024 అనేక విజయాలను సాధించింది. చంద్రయాన్ తోనే ప్రపంచాన్ని తనవైపుకి తిప్పుకున్న ఇస్రో.. తన విజయాల పరంపరను కొనసాగిస్తూ ఈ ఏడాది కూడా అనేక విషయాలను సొంతం చేసుకుంది. ఈ విజయాల కారణంగా ఇప్పటికే ప్రపంచ స్థాయిలో దృష్టిని ఆకర్షించింది. ఇస్రో ఈ ఏడాది సాధించిన విజయాల జాబితా ఏమిటంటే..2024 మొదటి రోజు ఉపగ్రహాన్ని ప్రయోగించి చరిత్ర సృష్టించడంలో భారత అంతరిక్ష సంస్థ (ఇస్రో) విజయం సాధించిందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇస్రో జనవరి 1, 2024న ప్రయోగించింది. అంతరిక్షంలోని బ్లాక్ హోల్స్ ద్వారా వెలువడే ఎక్స్-కిరణాల మూలాన్ని అధ్యయనం చేసే లక్ష్యంతో పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ రాకెట్ తన 60వ మిషన్‌లో పేలోడ్ 'ఎక్స్‌పోశాట్'తో సహా మరో 10 ఉపగ్రహాలను విజయవంతంగా అంతరిక్షంలోకి తీసుకెళ్ళింది .2024లో ఇస్రో ఇన్‌శాట్-3డీఎస్ అనే వాతావరణ సూచన ఉపగ్రహాన్ని ప్రయోగించింది. ఉపగ్రహాలు వివిధ వాతావరణ వర్ణపట మార్గాలను ఉపయోగిస్తాయి. దీని ద్వారా భూమి ఉపరితలాన్ని, సముద్రాన్ని పరిశీలించేందుకు ప్రయత్నిస్తుంది. వివిధ డేటా సేకరణ వ్యవస్థల నుంచి వాతావరణ సంబంధిత సమాచారాన్ని సేకరించడానికి ఇది భాగస్వామ్యం చేయబడింది.ఇస్రో తన కొత్త ఉపగ్రహాన్ని 16 ఆగస్టు 2024న విజయవంతంగా ప్రయోగించింది. ఈ రాకెట్ భూ పరిశీలన కోసం వెళ్ళిన కొత్త ఉపగ్రహం -8ని మోసుకెళ్లింది. దీనితో పాటు %ూ=%-0 డెమోశాట్ అనే చిన్న ఉపగ్రహాన్ని ప్రయోగించారు. ఈ రెండు ఉపగ్రహాలు విపత్తుల అంచనాను అందించే లక్ష్యంతో ప్రయోగించబడ్డాయి. భూమికి 475 కిలోమీటర్ల ఎత్తులో వృత్తాకార కక్ష్యలో తిరుగుతున్నాయి.సూర్యునిపై అధ్యయనం చేసేందుకు భారతదేశం గర్వించదగ్గ అంతరిక్ష సంస్థ ఇస్రో పంపిన ఆదిత్య-ఎల్1 అంతరిక్ష నౌక ఈ ఏడాది తన తొలి ప్రభ కక్ష్యను పూర్తి చేసింది. ఆదిత్య-1 మిషన్, లాగ్రాంజియన్ పాయింట్ 1 వద్ద భారతదేశపు మొట్టమొదటి సౌర అబ్జర్వేటరీ గత సంవత్సరం సెప్టెంబర్ 2, 2023న ప్రారంభించబడింది. అయితే ఈ సంవత్సరం ఆదిత్య-ఎల్1 అంతరిక్ష నౌక తన మొదటి హాలో ఆర్బిట్‌ను పూర్తి చేసింది. ఇది మరో పెద్ద విజయం అని చెప్పవచ్చు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం
22 డిసెంబర్ 2024



# డబ్ల్యూడబ్ల్యూఈ సూపర్‌స్టార్ కన్నుమూత!



రెజ్లింగ్ దునియాను ఓ ఊపు ఊపిన డబ్ల్యూడబ్ల్యూఈ స్టార్ కన్నుమూశాడు. అదిరిపోయే ఆటతో కోట్లాది మంది హృదయాలు గెలుచుకున్న ఆ వీరుడు ఇక లేడు. ఎవరా డబ్ల్యూడబ్ల్యూఈ సూపర్‌స్టార్ అనేది ఇప్పుడు చూద్దాం..మన దేశంలో గేమ్స్ అంటే ముందుగా ఎవ్వరైనా క్రికెట్ పేరే చెబుతారు. క్రికెట్ అన్నా, క్రికెట్ స్టార్లన్నా ఇక్కడి వారికి ఎంత ప్రేమో మాటల్లో వర్ణించలేం. కబడ్డీ, హాకీ, ఫుట్‌బాల్ లాంటి ఇతర ఆటలకూ మంచి ఆదరణే ఉన్నా జెంటిల్మన్ గేమ్‌కు ఉన్నంత ఆదరణ లేదు. అయితే భారత్‌లో మరో గేమ్‌కు సూపర్బ్ క్రేజ్ ఉంది. అందులో ఆడే స్టార్లు అంటే ఇక్కడి వారికి పిచ్చి ప్రేమ. అదే వరల్డ్ రెజ్లింగ్ ఎంటర్‌టైన్‌మెంట్ (డబ్ల్యూడబ్ల్యూఈ). జాన్ సీనా నుంచి బిగ్ షో వరకు.. ఖలీ నుంచి రాక్ వరకు డబ్ల్యూడబ్ల్యూఈ స్టార్లకు మన దేశంలో ఉండే పాపులారిటీ అంతా ఇంతా కాదు. అలాంటి తోపు డబ్ల్యూడబ్ల్యూఈ స్టార్లలో ఒకరు ఇవాళ కన్నుమూశాడు. అతడు ఎవరు అనేది ఇప్పుడు చూద్దాం..

వేగమే ఆయుధంప్రముఖ డబ్ల్యూడబ్ల్యూఈ స్టార్ రే మిస్టరీయో సీనియర్ మృతి చెందాడు. అంకుల్ ఆఫ్ డబ్ల్యూడబ్ల్యూఈగా పేరు తెచ్చుకున్న ఈ మెక్సికన్ రెజ్లర్ శుక్రవారం 66 ఏళ్ల వయసులో తుదిశ్వాస విడిచాడు. డబ్ల్యూడబ్ల్యూఈలో దాదాపుగా ప్రతి టాప్ రెజ్లర్‌ను ఓడించిన ఘనత రే మిస్టీరియోది. చూడటానికి పొట్టిగా కనిపించినా తన తెలివితో అతడు తోపు ఫైటర్లకు కూడా పోయించేవాడు. రింగ్‌లో మెరుపు వేగంతో కదులుతూ ప్రత్యర్థులను ముప్పుతిప్పలు పెట్టేవాడు. ఇన్నాళ్లూ తన ఆటతో ప్రేక్షకుల్ని మెప్పించిన అలాంటోడి మరణం జీర్ణించుకోవడం కష్టమే.

తోపు రెజ్లర్‌గా..రే మిస్టీరియో అసలు పేరు మిగ్యూల్ ఏంజెల్ లోపెజ్ డియాస్. 1976లో వరల్డ్ రెజ్లింగ్ దునియాలోకి అడుగుపెట్టిన అతడు.. వరుస విజయాలతో తక్కువ సమయంలోనే తోపు రెజ్లర్‌గా పేరు తెచ్చుకున్నాడు. ఆ తర్వాత డబ్ల్యూడబ్ల్యూఈలో అడుగుపెట్టి అక్కడ కూడా సంచలన విజయాలు సాధించాడు. డబ్ల్యూడబ్ల్యూఈ జూనియర్ లైట్ హెవీవెయిట్ ఛాంపియన్‌షిప్‌తో పాటు డబ్ల్యూడబ్ల్యూఈ ట్యాగ్ టీమ్ ఛాంపియన్‌షిప్‌నూ కైవసం చేసుకున్నాడు. అతడి వారసత్వాన్ని కొనసాగిస్తూ రే మిస్టీరియో జూనియర్ రెజ్లింగ్ ప్రపంచంలో సంచలన విజయాలు అందుకున్నాడు.

# అశ్విన్ భార్య ఎమోషనల్!



టీమిండియా లెజెండరీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ రిటైర్మెంట్‌ను అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. దశాబ్ద కాలానికి పైగా భారత జట్టు స్పిన్ భారాన్ని మోసిన దిగ్గజం.. సెండాఫ్ మ్యాచ్ ఆడకుండానే రిటైర్ అవడాన్ని తట్టుకోలేకపోతున్నారు. ఉన్నపళంగా సిరీస్ మధ్యలో నుంచి నిష్క్రమించాల్సిన అవసరం ఏం వచ్చిందని ప్రశ్నిస్తున్నారు. ఏళ్ల పాటు జట్టును విజయాల బాటలో నడిపినోడు.. రెండు మ్యాచుల వైఫల్యానికి ఇంత తీవ్ర నిర్ణయం తీసుకోవడం ఏంటని షాక్ అవుతున్నాడు. అశ్విన్ రిటైర్మెంట్‌పై తాజాగా అతడి భార్య రియాక్ట్ అయింది.ం చెప్పాలి?

అశ్విన్ రిటైర్మెంట్‌పై అతడి సతీమణి ప్రీతి నారాయణన్ ఎమోషనల్ అయింది. రెండ్రోజుల నుంచి తనకు దిక్కుతోచడం లేదని.. నిద్రపట్టడం లేదని చెప్పింది. ఏం చెప్పాలా? అని ఆలోచిస్తున్నానని.. తన ఫేవరెట్ క్రికెటర్ గురించి చెప్పాలా? లేదా లైఫ్ పార్ట్‌నర్ గురించి చెప్పాలా? అనేది తేల్చుకోలేకపోతున్నానని ఇన్‌స్టాగ్రామ్‌లో భావోద్వేగభరిత పోస్ట్ పెట్టింది. ఇన్నాళ్ల వైవాహిక జీవితంలో తమ మధ్య అనుబంధం, అశ్విన్ సాధించిన విజయాలతో పాటు మరికొన్ని విశేషాలను ఆమె అందులో షేర్ చేసింది.

గర్వంగా ఉన్నానుఛాంపియన్స్ ట్రోఫీ-2013 ఫైనల్‌లో టీమిండియా విక్టరీ కొట్టిన తర్వాత సంతోషంతో తాము కన్నీళ్లు పెట్టుకున్నామని అశ్విన్ భార్య తెలిపింది. మెల్‌బోర్న్, గబ్బా టెస్టుల్లో గెలుపు.. టీ20 ఫార్మాట్‌లోకి అశ్విన్ రీఎంట్రీ ఇచ్చిన తర్వాత కూడా ఎమోషనల్ అయ్యామని ఆమె గుర్తుచేసింది. క్రికెట్ విషయంలో తన భర్త ఎంత నిబద్ధతతో ఉండేవాడో చెప్పుకొచ్చింది. క్రికెటర్‌గా అశ్విన్ ఇప్పటివరకు సాధించిన ఘనతలు, అందుకున్న మైలురాళ్లు, పోరాడిన విధానంపై గర్వంగా ఉన్నానని పేర్కొంది. రిటైర్మెంట్ తర్వాత ఫ్యామిలీతో మరింత సమయం గడుపుతాడని ఆశిస్తున్నానని వివరించింది. క్రికెట్ అంటే తనకు ఎంతో ఇష్టమని చెప్పిన ప్రీతి నారాయణన్.. అశ్విన్ వల్ల ఆ ప్రపంచం గురించి మరింత తెలుసుకున్నానని వ్యాఖ్యానించింది. ఒక ఇంటర్నేషనల్ ప్లేయర్ సక్సెస్ అవ్వాలంటే ఎంత పరిశ్రమించాలి, ఎంత క్రమశిక్షణతో ఉండాలి, ఎంత ప్యాషన్ అవసరం అనేది అర్థం చేసుకున్నానని స్పష్టం చేసింది.

## మంకీ గేట్ వివాదం..

భారత స్పిన్నర్ హర్భజన్ సింగ్, ఆసీస్ క్రికెటర్ ఆండ్రూ సైమండ్స్ 2008 మంకీ గేట్ వివాదంలో పాత్రధారులు. జాతి విద్వేష వ్యాఖ్యల నేపథ్యంలో రగిలిన ఈ వివాదం ఇద్దరి కెరీర్‌లోనూ మాయని మచ్చగా నిలిచింది. మ్యాచ్ ఫీజులో కోత కూడా విధించారు. హర్భజన్, సైమండ్స్ శత్రువులుగా మారిపోయారు.అనిల్ కుంబ్లే నేతృత్వంలో 2008లో జరిగిన ఆస్ట్రేలియా పర్యటన టీమిండియాకు చేదు అనుభవాలను మిగిల్చింది. సిరీస్ ఓటమి మాత్రమే కాకుండా.. ఎన్నో వివాదాలు కూడా రేకెత్తాయి. ముఖ్యంగా మంకీ గేట్ (%వీశీఅనెవఎస్త్రఫ్వ%) వివాదం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. భారత స్పిన్నర్ హర్భజన్ సింగ్ (%ఝుతీఎష్ఘుయిఝఅ ూఱఅస్త్రష్ట్ర%), ఆసీస్ క్రికెటర్ ఆండ్రూ సైమండ్స్ (%ూఅనతీవష ూవఎశీఅం%) ఈ వివాదంలో పాత్రధారులు. జాతి విద్వేష వ్యాఖ్యల నేపథ్యంలో రగిలిన ఈ వివాదం ఇద్దరి కెరీర్‌లోనూ మాయని మచ్చగా నిలిచింది. మ్యాచ్ ఫీజులో కోత కూడా విధించారు. హర్భజన్, సైమండ్స్ శత్రువులుగా మారిపోయారు.కొన్నాళ్ల తర్వాత హర్భజన్, సైమండ్స్ ఐపీఎల్‌లో ఒకే జట్టు తరపున కలిసి ఆడారు. ఆ సమయంలో ఆ ఇద్దరూ ఎంతో పరిణితితో వ్యవహరించి శుత్రుత్వానికి ఫుల్‌స్టాప్ పెట్టారు. స్నేహితులుగా మారిపోయారు.

# ఏకమ్స్ డ్రగ్స్ అండ్ ఫార్మా ఐపీఓ ప్రారంభం.. పూర్తి వివరాలివే..



దిల్లీ: ప్రముఖ ఔషధ తయారీ సంస్థ ఏకమ్స్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ ఐపీఓ ప్రారంభమైంది. ఆగస్టు 1 వరకు మదుపర్లు షేర్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.ఐపీఓ షరు ధరల శ్రేణిని రూ.646-679గా కంపెనీ నిర్ణయించింది. గరిష్ఠ ధర వద్ద రూ.1,857 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది.రూ.680 కోట్ల విలువ చేసే కొత్త షేర్లతో పాటు రూ.1,177 కోట్ల విలువతో కూడిన 1.73 కోట్ల ఈక్విటీలను ఆఫర్ ఫర్ సేల్ కింద ఐపీఓలో ఏకమ్స్ డ్రగ్స్ అందుబాటులో ఉంచింది.

రూ.15 కోట్ల విలువ చేసే షేర్లను తమ ఉద్యోగులకు ప్రత్యేకంగా రిజర్వ్ చేసింది. ఈ ఐపీఓలో సమీకరించిన నిధులను రుణ చెల్లింపులు, నిర్వహణ మూలధన అవసరాలకు ఉపయోగించుకోనున్నట్లు తెలిపింది. మరికొన్ని నిధులను ఇతర కంపెనీల కొనుగోళ్లు, విలీనాలకు ఉపయోగిస్తామని వెల్లడించింది. మిగిలిన వాటిని కార్పొరేట్ అవసరాలకు వాడుకుంటామని పేర్కొంది.పబ్లిక్ ఇష్యూ పూర్తయిన తర్వాత ఏకమ్స్ డ్రగ్స్ కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.10,697 కోట్లుగా ఉంటుందని బ్రోకరేజీ సంస్థలు అంచనా వేశాయి.

ఐపీఓ పరిమాణంలో 75 శాతం అర్హత గల సంస్థాగత మదుపర్లు , 15 శాతం సంస్థాగతేతర మదుపర్లు, మిగిలిన 10శాతం రిటైల్ ఇన్వెస్టర్లకు ఇవ్వనున్నట్లు కంపెనీ తెలిపింది. మదుపర్లు రూ.14,938తో కనీసం 22 షేర్లకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఐసీఐసీఐ సెక్యూరిటీస్, యాక్సిస్ క్యాపిటల్, సిటీ గ్రూప్ గ్లోబల్ మార్కెట్స్ ఇండియా, యాంబిట్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ కంపెనీ ఐపీఓకి లీడ్ రన్నింగ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.ఏకమ్స్ డ్రగ్స్ అండ్ ఫార్మాను 2004లో ఏర్పాటుచేశారు. ఇది ఒక 'కాంట్రాక్ట్ డెవలప్‌మెంట్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ ఆర్గనైజేషన్ సంస్థ'. భారత్ సహా విదేశీ కంపెనీలకు ఇది వివిధ రకాల ఫార్మా ఉత్పత్తులను తయారుచేస్తోంది. 2023 సెప్టెంబర్ 30 నాటికి అలెంబిక్ ఫార్మా, ఆల్కెమ్ లేబొరేటరీస్, సిప్లా, డాబర్ ఇండియా, డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్, హెటిరో హెల్త్‌కేర్, ఇప్కా ల్యాబ్స్, మ్యాన్‌కైండ్ ఫార్మా, మెడ్‌ప్లస్ హెల్త్ సర్వీసెస్, మైక్రో ల్యాబ్స్, మైలన్ ఫార్మా, నాట్కో ఫార్మా, సన్ ఫార్మా, అమిషీ కన్స్యూమర్ టెక్ (ది మమ్స్ కంపెనీ) వంటి కంపెనీలు ఏకమ్స్ ఫార్మా క్లయింట్ల జాబితాలో ఉన్నాయి.

# బిజినెస్



## ఫ్లాట్‌గా ప్రారంభమైన మార్కెట్లు..

### సెన్సెక్స్ ఏ 81,320



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం ఫ్లాట్‌గా ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మన సూచీలపై ప్రభావం చూపుతున్నాయి.ఉదయం 9:24 గంటల సమయంలో సెన్సెక్స్ 62 పాయింట్లు నష్టపోయి 81,320 వద్ద కొనసాగుతోంది. నిఫ్టీ 5 పాయింట్లు కోల్పోయి 24,830 వద్ద ట్రేడవుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.73 వద్ద ప్రారంభమైంది.సెన్సెక్స్-30 సూచీలో ఎన్‌టీపీసీ, పవర్‌గ్రిడ్, హెచ్‌యూఎల్, టాటా మోటార్స్, టెక్ మహీంద్రా, ఇండస్‌ఇండ్ బ్యాంక్, టైటన్, నెస్లే ఇండియా, ఇన్ఫోసిస్, ఎస్‌బీఐ, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. అల్ట్రాటెక్ సిమెంట్, ఎల్ అండ్ టీ, టాటా స్టీల్, సన్ ఫార్మా, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్, రిలయన్స్, ఎం అండ్ ఎం, యాక్సిస్ బ్యాంక్, ఐటీసీ, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి.అమెరికా మార్కెట్లు సోమవారం మిశ్రమంగా ముగిశాయి. ఆసియా మార్కెట్లు నేడు నష్టాల్లో కొనసాగుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ బ్రెంట్ చమురు ధర 79.45 డాలర్ల వద్ద కొనసాగుతోంది. విదేశీ సంస్థాగత మదుపర్లు సోమవారం నికరంగా రూ.2,475 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించారు. దేశీయ సంస్థాగత మదుపర్లు రూ.5,666 కోట్ల వాటాలను కొనుగోలు చేశారు.

# హల్దీరామ్స్‌లో 51% వాటాకు బ్లాక్‌స్టోన్ రూ.40,000 కోట్ల బిడ్!

దేశీయ చిరుతిళ్ల ఉత్పత్తి సంస్థ హల్దీరామ్స్‌లో వాటా కొనుగోలు కోసం బ్లాక్‌స్టోన్ కొత్త ఆఫర్‌తో ముందుకు రావొచ్చని తెలుస్తోంది. తద్వారా భారత స్నాక్స్ మార్కెట్లోకి ఆ ప్రైవేటు ఈక్విటీ సంస్థ అడుగుపెట్టే అవకాశం కనిపిస్తోంది.హల్దీరామ్స్‌లో 51% వాటా కోసం రూ.40,000 కోట్ల వరకు బిడ్ దాఖలు చేయొచ్చని కొనుగోలు చర్చలతో సంబంధమున్న వ్యక్తులను ఉటంకిస్తూ ఒక ఆంగ్ల వార్తా సంస్థ పేర్కొంది. అంటే హల్దీరామ్స్ విలువను రూ.70,000-78,000 కోట్ల వరకు లెక్కగట్టినట్లు అవుతుంది. చర్చల అనంతరం తుది ఆఫర్ వివరాలు వెల్లడయ్యే అవకాశాలున్నాయి. ఈ ఒప్పందం జరిగితే ఒక శాశ్వత లైసెన్సు ద్వారా హల్దీరామ్స్ ఉత్పత్తుల వ్యాపారంపై బ్లాక్‌స్టోన్‌కు నియంత్రణ వస్తుంది.రెస్టారెంట్లు, బ్రాండ్ లైసెన్సులపై ఇంకా నిర్ణయం జరగలేదని ఆ వర్గాలు చెబుతున్నాయి. బ్రాండ్ హక్కులు, రెస్టారెంట్ కార్యకలాపాలపై హక్కులు హల్దీరామ్ కుటుంబానికే ఉండొచ్చని అంచనా. త్వరలోనే ఈ ఒప్పందం జరగడానికి అవకాశాలున్నాయని ఒక బ్యాంకరు పేర్కొన్నారు. విక్రయ నిబంధనల్లో భాగంగా హల్దీరామ్స్ బ్రాండ్‌ను ఉపయోగించుకున్నందుకు కొత్త యజమానుల నుంచి హల్దీరామ్ కుటుంబానికి వార్షిక రాయల్టీ లభించొచ్చు. ఈ అంశంపై వ్యాఖ్యానించడానికి హల్దీరామ్ సీఈఓ క్రిషన్ కుమార్ చుటానీ నిరాకరించారు.



ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం
22 డిసెంబర్ 2024





# ఇమ్యూనిటీని పెంచే పుదీనా షర్బత్..!

అధిక వేడికి శరీరంలోని శక్తి ఇట్టే ఆవిరైపో తుంది. దాంతో డీహైడ్రేషన్‌కు గురవుతుంటాం. ఇలా జరగకుండా ఉండడం కోసం చాలామంది జ్యూస్‌లు తాగుతుంటారు. ఈ క్రమంలో శరీరానికి తేమనందించి, వ్యాధినిరోధక శక్తిని పెంచే పుదీనా షర్బత్‌ని ఓసారి ట్రై చేసి చూడండి.

**కావాల్సిన పదార్థాలు**

పుదీనా ఆకులు – ఒక కప్పు,నిమ్మకాయ – ఒకటి (రసం తీసి పక్కన పెట్టుకోవాలి), తేనె – తగినంత (తేనె లేకపోతే పంచదార కూడా వేసుకోవచ్చు.. అది కూడా మితంగానే), వేయించిన జీలకర్ర పొడి – 1/2 టేబుల్ స్పూన్

**తయారీ**

మిక్సీ జార్‌లో పైన పేర్కొన్న పదార్థాలన్నీ వేసి మిక్సీ పట్టుకోవాలి. అవసరమైతే దీనికి నీటిని చేర్చుతూ పలుచటి మిశ్రమంలా చేసుకోవాలి. ఇప్పుడు దీన్ని గాజు గ్లాసుల్లోకి తీసుకొని ఐస్ ముక్కల్ని చేర్చుకుంటే సరి! ఇలా చిటికెలో చల్లటి నిమ్మ–పుదీనా షర్బత్ రడీ అవుతుంది.

**ఆరోగ్య ప్రయోజనాలు**

ఈ షర్బత్‌లో మనం వాడిన నిమ్మ, పుదీనా ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలోకి ప్రవేశించిన వైరస్, బ్యాక్టీరియాలతో పోరాడి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇక తేనె రుచికే కాదు.. ఆరోగ్యాన్ని అందించడంలోనూ మిన్నే! ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు బీపీని అదుపు చేయడానికి, గుండె ఆరోగ్యానికి ఎంతో అవసరం. శరీరంలో అనవసర కొవ్వుల్ని తగ్గించి బరువును అదుపులో ఉంచడంలో



జీలకర్ర ప్రధాన పాత్ర పోషిస్తుంది. శరీరానికి తేమను అందించే గుణాలు ఈ షర్బత్‌లో విరివిగా ఉంటాయి. తద్వారా ఈ మండుటెండల్లో శరీరం డీహైడ్రేషన్‌కి గురి కాకుండా కాపాడుకోవచ్చు.

# చేపలు అతిగా తినకూడదా!

మా పాపకు చిన్నప్పటి నుంచి సీఫుడ్ అంటే చాలా ఇష్టం. దాంతో ఇంట్లో రోజూ అవే వండుతుంటాం. బయటికి వెళ్లినా వాటినే ఆర్డర్ ఇస్తుంటుంది. ఇటీవల ఒక పుస్తకంలో ఇవి తినకూడదని చదివాను.వీటిల్లో కలిసిన మైక్రోప్లాస్టిక్స్ వల్ల కాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువని రాశారు. ఇది నిజమేనా?



సీఫుడ్ అనే కాదు ఆహారమేదైనా శరీరానికి సరిపడినంతే తీసుకోవాలి. రోజూ ఒకే తరహావి తినడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు వస్తాయి. అదే అలవాటైపోతే మిగతావి వెగటుగా అనిపించొచ్చు. అందుకే ఏదైనా మితంగానే తినాలి. ఇక మైక్రో ప్లాస్టిక్ విషయానికొస్తే మనం తినే ప్రతి దానిలోనూ అది కలిసే ఉంటుంది. బయట తాగే మంచినీళ్ల సీసాలతో సహా ప్రతిదీ కలుషితమే. అలాగని అన్నింటినీ తిరస్కరిస్తూ పోలేం. వీటికి బదులుగా ప్రత్యామ్నాయ ప్రొటీన్ ఫుడ్‌ని తీసుకుంటే ఈ సమస్య నుంచి బయటపడొచ్చు. సీఫుడ్‌లో ఉండే మైక్రో పార్టికల్స్, పాదరసం లాంటివి శరీరానికి తీరని నష్టాన్ని కలిగిస్తాయనడంలో సందేహం లేదు. కానీ అన్ని చేపల్లోనూ అవి ఉండవు. కొన్నింటిలో ఎక్కువ పరిమాణంలో ఉంటాయి. వాటిని మాత్రమే తినకుండా ఉంటే చాలు. ఉదాహరణకు చిన్న చేపలు, పీతలు, నత్తలు, నెత్తళ్లు లాంటి వాటి జీర్ణకోశం శుభ్రం చేయలేం. వాటిని పైపైన కడిగి తినేస్తుంటాం. ఇలాంటివి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల విషపూరిత ఖనిజాలు శరీరంలోకి ఎక్కువగా చేరే ప్రమాదం ఉంటుంది. పెద్ద చేపలను పూర్తిగా కోసి శుభ్రం చేస్తుంటాం కాబట్టి ఇవి తినొచ్చు. పైన చెప్పిన వాటితో పోల్చితే వీటితో సమస్య తక్కువగా ఉంటుంది. దీన్ని సమతుల్యం చేయడానికి రోజులో ఏదో ఒక పూట గింజలు, తృణధాన్యాలు, మాంసకృత్తులు, గుడ్డు లాంటివి తింటే సరి. అంతేకానీ చేపలు తినడాన్ని పూర్తిగా నియంత్రించాల్సిన అవసరం లేదు.

# ఇంటికి 'గాజు' సోయగం!



ఇంటికి అందాన్నివ్వడంలో అలంకరణ వస్తువుల పాత్ర కీలకం! ఈ క్రమంలో గాజు వస్తువుల్ని ఎంచుకుంటుంటారు చాలామంది. అయితే గాజుతో చేసిన అలంకరణ వస్తువులే కాదు..ఇంటిని అందంగా డెకరేట్ చేసుకోవడానికి గాజును వివిధ రకాలుగా ఉపయోగించుకోవచ్చంటున్నారు ఇంటీరియర్ నిపుణులు. అదెలాగో తెలుసుకుందాం రండి..టేబుల్ టాప్స్‌గా..!సోఫా మధ్యలో టీపాయ్, డైనింగ్ టేబుల్, ల్యాప్‌టాప్ టేబుల్.. వంటివి మన అవసరాలు తీర్చడమే కాదు.. ఇంటికి అందాన్నీ జోడిస్తాయి. అయితే వీటిని గాజుతో అలంకరిస్తే ఆ అందం మరింత రెట్టింపవుతుంది. ఇందుకోసం మన ఇంట్లో ఉన్న టేబుల్ టాప్స్ ఆకృతి, పరిమాణానికి తగ్గట్లుగా టఫెండ్ గ్లాస్‌ను తయారు చేయించుకొని.. ఆయా ఉపరితలాలపై ఫిక్స్ చేయించుకోవాలి. ఈ క్రమంలో పారదర్శక గ్లాస్ నచ్చని వారు.. సోఫా/డైనింగ్ టేబుల్ ఛెయిర్స్ రంగులను పోలి ఉన్న గాజు మెటీరియల్ కూడా మార్కెట్లో దొరుకుతుంది. అదీ కాదంటే వివిధ రకాల ప్రింట్లతో తయారుచేసిన గ్లాస్ మెటీరియల్ కూడా లభ్యమవుతోంది. వీటిలో మీకు నచ్చిన, మీ ఇంట్లో ఫర్నిచర్‌కు నప్పిన గాజును ఎంచుకుంటే ఇంటికి అదనపు హంగుల ద్దచ్చు. ఇక కొత్తగా కొనాలనుకునే వారు పూర్తిగా గాజుతో తయారుచేసిన టీపాయ్/కాఫీ టేబుల్, డైనింగ్ టేబుల్.. వంటివి ఎంచుకొని ఇంటికి పూర్తి మోడ్రన్ లుక్‌ని అందించచ్చు.ఇంట్లో పెద్దగా ఉన్న గదుల్ని విభజించుకోవడం కూడా ప్రస్తుతం ఓ ఇంటీరియర్ ట్రెండే! ఇందుకోసం వివిధ రకాల రెడీమేడ్ రూమ్ డివైడర్స్/రూమ్ పార్టిషన్స్ మార్కెట్లో దొరుకుతున్నాయి. ఈ క్రమంలో చెక్కతో చేసినవి ఎంచుకునే వారే ఎక్కువ! కానీ గాజు పార్టిషన్స్ ఇంటికి సరికొత్త హంగులద్దుతాయంటున్నారు నిపుణులు. కావాలంటే చెక్క ఫ్రేములకు మధ్యలో గ్లాస్ ఫిక్స్ చేయించుకొని ప్రత్యేకంగా తయారుచేయించిన పార్టిషన్స్ ఉపయోగించచ్చు.. ఇలా పారదర్శకంగా ఉంటే నచ్చనివారు.. ప్రింటెడ్, స్టెయిన్డ్, ఫ్రోస్టెడ్ తరహాల్లో తయారుచేసిన గాజు మెటీరియల్‌ని ఎంచుకోవచ్చు. ఇవి పారదర్శకంగా ఉండవు సరికదా.. ఇంటిని కలర్‌ఫుల్‌గా మార్చేస్తాయి కూడా!ఇంటీరియర్ డిజైనింగ్‌లో కప్‌బోర్డ్స్ పాత్ర కీలకం! అందుకే కిచెన్ దగ్గర్నుంచి, క్రాకరీ, టీవీ యూనిట్, బెడ్‌రూమ్‌లో అమర్చుకునే కప్‌బోర్డ్స్ దాకా.. విభిన్న మెటీరియల్స్‌తో తయారుచేసిన క్యాబినెట్ డోర్స్ ఎంచుకుంటాం. వీటిలో చాలా వరకు లోపలి వస్తువులు బయటికి కనిపించకుండా ఉన్నవే ఎంపిక చేసుకుంటారు. కానీ పారదర్శకంగా ఉండాలని కోరుకునే వారు గాజు మెటీరియల్‌తో రూపొందించిన క్యాబినెట్స్‌ని ఎంచుకోవడం వల్ల గది అందాన్ని రెట్టింపు చేసుకోవచ్చంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో సగం క్యాబినెట్స్ గాజుతో, మిగతా సగం చెక్క, పారదర్శకంగా లేని ఇతర మెటీరియల్‌తో డిజైన్ చేయించుకుంటే.. చూడ్డానికి లుక్ బాగుంటుంది.. వస్తువులన్నీ బయటికి కనిపించకుండానూ జాగ్రత్తపడచ్చు.'గాజు' మాయాజాలం! కిటికీలకు చాలామంది ఫ్రోస్టెడ్ తరహా గాజు మెటీరియల్‌ను ఎంచుకుంటుంటారు. దీనివల్ల లోపలి వస్తువులు, వ్యక్తులు బయటికి కనిపించకుండా ప్రైవసీని మెయింటెయిన్ చేయచ్చు.. పైగా ఇందులోనూ పువ్వులు, జామెట్రిక్ డిజైన్స్‌తో రూపొందించిన ఫ్రోస్టెడ్ గ్లాస్ కూడా మార్కెట్లో దొరుకుతుంది. అంతేకాదు.. ఇదే విండో గ్లాస్‌తో ఇంటికి అదనపు హంగులద్దాలనుకునే వారు.. కిటికీ లోపలి వైపు రంగురంగుల ప్రింట్స్‌తో కూడిన స్టెయిన్డ్ తరహా గ్లాస్‌ను, బయటికి వైపు సాధారణ గ్లాస్‌ను ఎంచుకోవచ్చు.. అయితే ఈ రెండూ వేర్వేరు కాదు.. ఒకే గ్లాస్‌పై లోపలి వైపు ఒక ప్రింట్, బయటి వైపు మరో ప్రింట్ వచ్చేలా రూపొందిస్తారన్నమాట! తద్వారా గది కలర్‌ఫుల్‌గా కనిపించడంతో పాటు.. ప్రైవసీనీ కొనసాగించచ్చు.

# ఈ క్యాండీల్ని తొక్క తీసే తినాలి!

చాక్లెట్, బిస్కెట్, క్యాండీ... ఇలా ఏదైనా కానీ రుచితోపాటూ రూపంలోనూ కాస్త వెరైటీగా కనిపిస్తేనే పిల్లల్ని మరింత ఆకట్టుకుంటుంది. అది దృష్టిలో పెట్టుకునే తయారీదారులు రకరకాల బొమ్మలతో వచ్చే తినుబండారాల్ని మార్కెట్లోకి తీసుకొస్తుంటారు.ఇక్కడున్న పీలబుల్ గమ్మీ క్యాండీ కూడా అలా తయారైందే. మామిడి, అరటి, ద్రాక్ష పండ్ల రుచులతో ఉండటమే కాదు, అచ్చంగా వాటిని తిన్న అనుభూతిని ఇవ్వడానికే ఇలా సరికొత్తగా ఆయా పండ్లలా పీలబుల్ రూపంలో వచ్చాయి. తొక్కతీసి అరటి పండును ఒలిచినట్టుగా పైనున్న పొరను తొలగించి లోపలున్న గమ్మీని గుటుక్కుమనిపించొచ్చు. పల్చని ఎలాస్టిక్ జెల్‌తో తయారుచేసిన బయటి పొర తీసిపారేసేదే అయినా దానివల్ల లోపలున్న గమ్మీకి ఎలాంటి ఇబ్బందీ ఉండ దట. పుట్టినరోజులప్పుడు ఈ క్యాండీల్ని పంచారంటే– చూడ్డానికీ, తినడానికీ బుజ్జాయిలకు తమాషాగా ఉంటుంది మరి!



# డిజైనర్ కత్తెరలొచ్చాయ్!



గ్రీటింగ్ కార్డులూ, ఫొటోఫ్రేములూ, చార్ట్ పేపర్లూ తయారుచేసేప్పుడు కాగితపు అంచుల్ని అందంగా వంపులు వంపులుగా కత్తిరించాలంటే... పిల్లలకే కాదు, పెద్దలకూ చాలా సమయం పట్టేస్తుంది.అదే క్షణాల్లో కాగితం చుట్టూ డిజైన్ అంచుల్ని తేవాలనుకుంటే మాత్రం ఇక్కడున్న జిగ్‌జాగ్ పేపర్ షేపర్ సిజర్స్‌ని వాడితే సరి. మామూలుగా కత్తిరిస్తూనే పేపర్‌కి రకరకాల డిజైన్లు తేచ్చే యొచ్చు. వేరు వేరు కటింగ్ బ్లేడ్స్‌తో వీటిల్లో బోలెడన్ని రకాలున్నాయి. అంతేకాదు, ఆకులూ, పువ్వులూ, జంతువులూ, పక్షులూ, పండ్లూ... ఇలా ఎన్నెన్నో ముద్దొచ్చే ఆకారాల్లో కాగితాల్ని అలంకరిం చుకోవ డానికి షేప్ పేపర్ పంచ్ సెట్ కూడా దొరుకుతోంది. ఈ వెరైటీ కత్తెరల్నీ, పంచ్ సెట్‌నీ ఆర్ట్ అండ్ క్రాఫ్ట్స్ చేసే పిల్లలకు బహు మతిగా ఇచ్చి చూ డండి... కచ్చి తంగా తమ ఆర్ట్‌లో ఇంకాస్త సృజనను చూపిస్తారు!

# గోంగూర తింటే.. ఈ సమస్యలకు చెక్ పెట్టొచ్చు..! లాభాలు తెలిస్తే అవాక్కే..



గోంగూరలో విటమిన్ సి, విటమిన్ ఎ, విటమిన్ బి 1, విటమిన్ బి2 , విటమిన్ బి 9, మెగ్నీషియం, కాల్షియం, ఫాస్పరస్, పొటాషియం, ఐరన్, రైబోఫ్లేవిన్, కెరోటిన్‌లు ఉన్నాయి.ఇవన్నీ కూడా ఆరోగ్యానికి చాలా మంచిది. మనకు రోజూవారీగా కావాల్సిన విటమిన్ సిలో 53 శాతం గోంగూరలో ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. కాబట్టి, వారంలో రెండు సార్లైనా గోంగూర తింటే చాలా మంచిది.గోంగూర పూలను దంచి అరకప్పు రసం చేసి దాన్ని వడకట్టి దానిలో అరకప్పు పాలు కలిపి ఉదయం, సాయంత్రం రెండుపూటలా తాగితే. కంటికి మంచి జరుగుతుంది. గోంగూర ఆకుల పేస్ట్‌ను తలకు పట్టించి కొంతసేపు అయ్యాక స్నానం చేయాలి. దీనివల్ల జుట్టు రాలడం, చుండ్రు సమస్య తగ్గుతుంది.గోంగూరలో పొటాషియం, మెగ్నీషియం ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల హైబీపిని తగ్గిస్తుంది. వారంలో మూడు, నాలుగు సార్లు తీసుకుంటే.. హైబీపిని పూర్తిగా కంట్రోల్ చేస్తుంది. దగ్గు, ఆయాసం, తుమ్ములతో బాధపడేవారికి గోంగూర ఉపశమనం కలిగిస్తుంది. ఈ సమస్యతో బాధపడేవారు గోంగూర తినడం వల్ల ఫలితం ఉంటుంది.గోంగూరలో ఉండే క్లోరోఫిల్స్ క్యాన్సర్ కణాల పెరుగుదలని కంట్రోల్ చేస్తాయి. కాబట్టి, ఈ గోంగూరని హ్యాపీగా తినొచ్చు. అంతే కాకుండా దీనిని పులిహొరలా చేసుకుని కూడా తినొచ్చు. గోంగూర నుంచి తీసిన జిగురును నీటిలో కలిపి తాగితే విరేచనాలు తగ్గుతాయి.పీరియడ్స్ సమయంలో మహిళలు కాళ్లు లాగడం, నడుం వంటి సమస్యలతో బాధపడుతుంటారు. నీరసంగా ఉంటారు. ఇలాంటి సమయంలో గోంగూర తినడం వల్ల వారి శరీరానికి శక్తి లభిస్తుంది. ఎముకలను దృఢంగా ఉంచడంలో, విరిగిన ఎముకలు త్వరగా అతుకునేలా చేయడంలో గోంగూర ఉపయోగపడుతుంది. గోంగూరలో మెగ్నీషియం, ఫాస్పరస్, కాల్షియం పుష్కలంగా ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల ఎముకలు బలంగా మారుస్తుంది. అంతేకాదు, ఈ గోంగూరని తీసుకోవడం వల్ల జుట్టు ఆరోగ్యం మెరుగ్గా మారుతుంది.

# 2024లో బిగ్ స్క్రీన్ మీద కనిపించని
# హీరోయిన్లు వీరే!







కొత్త ఏడాదిలో అలరించడానికి రెడీ అవుతున్న ఆ హీరోయిన్లు ఎవరో ఇప్పుడు చూద్దాం.ఏటా తమ అందచందాలతో సినీ ప్రియులను అలరించే పలువురు హీరోయిన్లు.. 2024లో బిగ్ స్క్రీన్ మీద కనిపించలేదు. చేతి నిండా ప్రాజెక్ట్స్ తో ఏడాది పొడవునా బిజీగా ఉన్నప్పటికీ, అనుకున్న విధంగా సినిమాలు విడుదల అవ్వకపోవడంతో ఈ సంవత్సరం సందడి చేయలేకపోయారు. అయితే ఈసారి తెరపై కనిపించకపోయినా, 2025లో మాత్రం అస్సలు తగ్గేదేలే అంటున్నారు. కొత్త ఏడాదిలో అలరించడానికి రెడీ అవుతున్న ఆ హీరోయిన్లు ఎవరో ఇప్పుడు చూద్దాం. గతేడాది చివర్లో 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' సినిమాతో హిట్టు కొట్టిన సౌత్ క్వీన్ అనుష్క శెట్టి.. ఈ ఏడాది 'ఘాటీ' మూవీతో ప్రేక్షకుల ముందుకు రావడానికి ప్రయత్నించింది. కానీ కుదరలేదు. క్రిష్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ యాక్షన్ డ్రామా వచ్చే సమ్మర్ లో థియేటర్లలోకి రానుంది. ఇప్పటికే సైలెంట్ గా షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. మరోవైపు స్వీటీ మలయాళ డెబ్యూ మూవీ 'కథనార్: ది వైల్డ్ సోర్సెరర్' కూడా రిలీజ్ కు రెడీ అవుతోంది2023లో 'శాకుంతలం', 'ఖుషి' సినిమాలతో సందడి చేసిన అగ్ర కథానాయిక సమంత రూత్ ప్రభు.. ఈ ఇయర్ లో బిగ్ స్క్రీన్ మీద కనిపించలేదు. కాకపోతే ఇటీవల 'సిటాడెల్: హనీబన్నీ' అనే వెబ్ సిరీస్ తో ఓటీటీలో అలరించింది. ఆ మధ్య తన సొంత ప్రొడక్షన్ లో 'మా ఇంటి బంగారం' అనే సినిమాని ప్రకటించింది. ఆ తర్వాత దీనికి సంబంధించిన ఎలాంటి అప్డేట్ బయటకు రాలేదు. కానీ ఈ మూవీ వచ్చే సంవత్సరం విడుదల అవుతుందని అభిమానులు భావిస్తున్నారు. 'వాల్తేరు వీరయ్య', 'వీర సింహా రెడ్డి', 'సలార్ పార్ట్-1' వంటి మూడు బ్లాక్ బస్టర్ హిట్లు అందుకున్న శృతి హాసన్.. ఈ ఏడాది సైలెంట్ అయిపోయింది. కానీ నెక్స్ట్ ఇయర్ మాత్రం 'కూలీ' సినిమాతో ఆడియన్స్ ముందుకు రాబోతోంది. 'సలార్ 2' కూడా లైనప్ లో ఉంది కానీ, అది ఎప్పుడు సెట్స్ మీదకు వెళ్తుందనేది తెలియడం లేదు. గ్యాప్ లేకుండా సినిమాలు చేసే నయనతారకు కూడా ఈ ఇయర్ లో గ్యాప్ వచ్చింది. కానీ వచ్చే ఏడాది మాత్రం దాదాపు 8 ప్రాజెక్ట్స్ తో రాబోతోంది. కాకపోతే వీటిల్లో ఒక్కటంటే ఒక్క తెలుగు సినిమా లేదు.అందాల భామ నిధి అగర్వాల్ తెలుగు తెరపై కనిపించి మూడేళ్లు దాటింది. ఇప్పుడు 'హరి హర వీరమల్లు', 'ది రాజాసాబ్' వంటి రెండు పాన్ ఇండియా సినిమాల మీద బోలెడన్ని ఆశలు పెట్టుకుంది. ఇవి రెండూ వచ్చే వేసవిలో విడుదల కాబోతున్నాయి. 'ఎఫ్ 3'లో స్పెషల్ సాంగ్ లో మెరిసిన బుట్టబొమ్మ పూజా హెగ్డే.. తెలుగు సినిమా చేసి రెండేళ్లు దాటిపోయింది. ఈ ఏడాది ఆమె నటించిన సినిమా లేకుండానే గడిచిపోయింది. అయితే ప్రస్తుతం అమ్మడు 'సూర్య 44', 'దలపతి 69', 'దేవా'తో సహా నాలుగు చిత్రాలు చేస్తోంది. 'భోళా శంకర్' తర్వాత తెలుగు తెరకు దూరమైన మిల్కీ బ్యూటీ తమన్నా.. వచ్చే ఏడాది 'ఓదెల 2' చిత్రంతో పలకరించనుంది. రెండేళ్ల క్రితం ఆడియన్స్ కు 'థ్యాంక్యూ' చెప్పిన రాశీ ఖన్నా.. సమ్మర్ లో 'తెలుసు కదా' అంటూ రాబోతోంది. దీంతో పాటుగా ఆమె చేతిలో రెండు తమిళ, హిందీ చిత్రాలు ఉన్నాయి. 'ది గోట్' స్పెషల్ సాంగ్ లో తళుక్కున మెరిసిన త్రిష కృష్ణన్.. నెక్స్ట్ ఇయర్ హాఫ్ డజన్ సినిమాతో రానుంది. వాటిల్లో 'విశ్వంభర' లాంటి తెలుగు ప్రాజెక్ట్ కూడా ఉంది. ఇలా అనేక మంది ముద్దుగుమ్మలు 2025లో సందడి చేయడానికి సిద్ధమవుతున్నారు. మరి వీరిలో ఎవరెవరికి విజయాలు వరిస్తాయో చూడాలి.




## 'సంక్రాంతికి' బ్యూటీలు.. ఫ్యామిలీ ఆడియన్స్ పై ఫోకస్?

టాలీవుడ్ సీనియర్ హీరో విక్టరీ వెంకటేష్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ సంక్రాంతికి వస్తున్నాం.టాలీవుడ్ సీనియర్ హీరో విక్టరీ వెంకటేష్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ సంక్రాంతికి వస్తున్నాం. సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా.. జనవరి 14వ తేదీన విడుదల కానుంది. ఇప్పటికే వెంకీ, అనిల్ కాంబోలో వచ్చిన ఎఫ్ 2, ఎఫ్ 3 చిత్రాలు మంచి హిట్ అవ్వడంతో.. ఇప్పుడు భారీ అంచనాలు నెలకొన్నాయి.కామెడీ ఎంటర్టైనర్ గా రూపొందుతున్న సంక్రాంతికి వస్తున్నాం సినిమాను శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత దిల్ రాజు గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. ఐశ్వర్య రాజేష్, మీనాక్షీ చౌదరి హీరోయిన్ గా యాక్ట్ చేస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తవ్వగా.. ఇప్పుడు ప్రమోషన్స్ తో బిజీగా ఉన్నారు ఇద్దరు భామలు. %బాశ్రీంశీ =ఝుం% - కింగ్ తో నటించడానికి మక్కల్ సెల్వన్ సిద్ధం! డైరెక్టర్ అనిల్ రావిపూడితో కలిసి ఐశ్వర్య, మీనాక్షీ టీవీ షోల్లో సందడి చేస్తున్నారు. రీసెంట్ గా యాంకర్ ఓంకార్ హోస్ట్ చేస్తున్న రొమాంటిక్ రియాలిటీ గేమ్ షో ఇస్మార్ట్ జోడీ సీజన్ 3 ఎపిసోడ్ కు వెళ్లారు. అందుకు సంబంధించిన గ్లింప్స్ ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇప్పుడు మరో ప్రోగ్రామ్ కు వెళ్లారు. సంక్రాంతి స్పెషల్ గా ఓ ఛానెల్ ఏర్పాటు చేసిన సోషల్ ఈవెంట్ 'ఈ సంక్రాంతికి వస్తున్నాం'లో ఐశ్వర్య, మీనాక్షి సందడి చేశారు. వారితో పాటు అనిల్ రావిపూడి సహా పలువురు ఉన్నారు. మొత్తానికి ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా రూపొందుతున్న సినిమాపై ఫ్యామిలీ ఆడియన్స్ లో మంచి బజ్ క్రియేట్ చేస్తున్నారు ఇద్దరు బ్యూటీలు.అయితే సంక్రాంతికి వస్తున్నాం మూవీ నుంచి మేకర్స్ ఇప్పటికే రిలీజ్ చేసిన పోస్టర్స్, సాంగ్స్ కు ట్రెమెండస్ రెస్పాన్స్ వచ్చింది. ఇప్పటికీ నెట్టింట ట్రెండ్ అవుతూనే ఉంటున్నాయి. గోదారి గట్టు మీద రామ చిలకవే సాంగ్ అయితే చెప్పనక్కర్లేదు. సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా అదే పాట కనిపిస్తోంది. ప్రముఖ సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో తన వర్క్ తో మంచి ఇంపాక్ట్ క్రియేట్ చేశారు. సినిమాపై పాజిటివ్ బజ్ క్రియేట్ అయ్యేలా చేశారు. త్వరలో మరిన్ని సాంగ్స్ ను రిలీజ్ చేయనున్నారు. దాంతోపాటు ట్రైలర్ కోసం వెయిట్ చేస్తున్నారు. మరికొద్ది రోజుల్లో మేకర్స్.. ట్రైలర్ ను విడుదల చేయనున్నారు.

Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986